# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్థన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

తెలంగాణ| ఆదివారం, 05- మే - 2024 |సంపుటి : 16 |సంచిక : 295 |పేజీలు 08 | వెల : 6/-


# 8లోగా అందరికీ రైతుభరోసా

### 9లోగా ఆసరా పింఛన్లు

### నన్ను అరెస్టు చేయడం ద్వారా రిజర్వేషన్ల రద్దుకు కుట్ర

టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :

'కారు'కు ఓటేయించుకొని ఢిల్లీలో 'కమలా'నికి తాకట్టుపెట్టిన చరిత్ర కల్వకుంట్ల చంద్రశేఖర రావుదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. శనివారం కొత్తగూడెం, వనపర్తి జిల్లా కొత్తకోట, సికింద్రాబాద్, ముషీరాబాద్‌లో నిర్వహించిన జనజాతర సభలు, కార్నర్ మీటింగ్‌ల్లో సీఎం ప్రసంగించారు. ఎమ్మెల్యే, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అధ్యక్షతన కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో జరిగిన సభలో సీఎం ప్రసంగిస్తూ.. నమ్మించి మోసం చేసుట్ల కేసీఆర్‌ను మించినోడే లేడన్నారు. వచ్చే సంకీర్ణ ప్రభుత్వంలో నామ నాగేశ్వరరావును మంత్రిని చేస్తానన్న కేసీఆర్ మాటల వెనుక బీజేపీకి మద్దతు ఇచ్చే యోచన దాగుందన్నారు. రైతు వ్యతిరేక నల్లచట్టాలు, పెద్ద నోట్ల రద్దు, జీఎస్టీ బిల్లు, ట్రిబుల్ తలాక్ చట్టం, సీఏఏ, కామన్ సివిల్ కోడ్ తెచ్చినప్పుడు.. ప్రతి సందర్భంలో నూ బీఆర్ఎస్, బీజేపీకి మద్దతు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. తెలంగాణకు ద్రోహం చేసిన బీజేపీకి ఎన్నికల్లో బుద్ధి చెప్పాలన్నారు. సీపీఐ(ఎం), సీపీఐ బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డికి చరిత్రలో నిలిచిపోయే స్థాయిలో మెజార్టీ ఇవ్వాలని కోరారు. రైతులు, కార్మికుల హక్కులపై పోరాడిన చరిత్ర ఉమ్మడి ఖమ్మం జిల్లాదని.. ఆర్ఆర్ఆర్ గెలుపు ద్వారా దాన్ని చాటాలని అన్నారు.

### 8లోగా రైతుభరోసా..

ఈనెల 9వ తేదీలోగా ఆసరా పెన్షన్లు ఖాతాలో పడతాయని ముఖ్యమంత్రి తెలిపారు. భద్రాద్రి రాముని సాక్షిగా ఆగస్టు 15కల్లా రూ.2 లక్షల పంట రుణాలు మాఫీ చేస్తామన్నారు. హరీశ్‌రావు సవాల్‌కు సిద్ధంగా ఉండాలన్నారు. ఆర్థికమంత్రి భట్టి గట్టోడు కాబట్టి బీఆర్ఎస్ చేసిన రూ.7 లక్షల కోట్ల అప్పులకు సంబంధించి రూ.27వేల కోట్లు బ్యాంకులకు చెల్లించి కూడా ప్రతినెలా మొదటి తేదీన జీతాలు, పెన్షన్లు ఇస్తున్నారన్నారు. రాష్ట్రంలో 69 లక్షల మందికి 65 లక్షల మంది రైతుల ఖాతాల్లో రైతుభరోసా డబ్బులు వేశారన్నారు. ఈనెల 8వ తేదీలోగా ప్రతి చివరి రైతుకూ నగదు జమ చేస్తామని హామీ ఇచ్చారు. 9వ తేదీ తర్వాత ఏ ఒక్క రైతుకైనా భరోసా బకాయి ఉంటే అమరవీరుల స్థూపం దగ్గర ముక్కు నేలకు రాస్తానని సవాల్ విసిరారు. రైతుభరోసా కింద పుల్ల బెడితే.. విద్యుత్ కోతల పేరుతో కోతలు కోస్తే ఓట్లొస్తయే మోనన్న దింపుడుకల్లం ఆశ కేసీఆర్‌కు ఉ



ందన్నారు. కాలకూట విషం కల్వకుంట్ల చంద్రశేఖరరావును ముందే పసిగట్టి మూడు అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్కో సీటు మాత్రమే బీఆర్ఎస్‌కు ఇచ్చిన ఖమ్మం ప్రజలు ఎంతో చైతన్యవంతులని వ్యాఖ్యానించారు. ఖమ్మం లోక్‌సభ అభ్యర్థి రఘురాంరెడ్డి, మహబూబాబాద్ అభ్యర్థి బలరాంనాయక్‌ను మూడేసి లక్షల ఓట్ల మెజార్టీ చొప్పున గెలిపించాలని కోరారు. రిజర్వేషన్లు, రాజ్యాంగాన్ని కాపాడుకుంటాం : డిప్యూటీ సీఎం రాజ్యాంగాన్ని, రిజర్వేషన్లను కాపాడుతామన్నందుకే సీఎం రేవంత్‌రెడ్డిని ఢిల్లీకి పిలిపించారని.. ఇలాంటి వాటికి కాంగ్రెస్ నాయకత్వం భయపడదని డిప్యూటీ సీఎం, ఆర్థికమంత్రి మల్లు భట్టివిక్రమార్క అన్నారు. పాల్వంచ స్పాంజ్ అండ్ ఐరన్ ఫ్యాక్టరీని తెరిపించి స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. రాబోయే ఐదేండ్లలో సంవత్సరానికి రూ.20వేల చొప్పున మహిళలకు రూ.లక్ష కోట్ల వడ్డీ లేని డ్వాక్రా రుణాలిస్తామని హామీ ఇచ్చారు.

### అరుణతో నాకు పేచీ లేదు

బయ్యారం ఉక్కు కర్మాగారం ఇవ్వలేదు.. వరంగల్ రైల్వేకోచ్, ఐటీఆర్ కారిడార్, పాలమూరు– రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా గిరిజన యూనివర్సిటీ వంటి వాటికి అనుమతులు ఇవ్వని మోడీకి ఎందుకు ఓటేయాలని కొత్తకోట కార్నర్ మీటింగ్‌లో సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డికె.అరుణ అక్రమ సంపాదన ఈ జిల్లా ప్రజలకు అంతా తెలుసన్నారు. ఆమెతో తనకు పేచీ లేదని, ఆమెపై తానెందుకు పగ పడతానని అన్నారు. దొంగలకు సద్ది మోసే ఆమెకు తనను విమర్శించే నైతికత లేదన్నారు. అధికారంలో వచ్చి 152 రోజులయ్యింది. అప్పడే సీఎం పదవి నుంచి దిగిపొమ్మని శాపనార్థాలు పెట్టడం చూస్తుంటే బీఆర్ఎస్, బీజేపీకి రేవంత్‌రెడ్డి అంటే మింగుడు పడటం లేదని తెలుస్తోందన్నారు.

## అరచేతిలో వైకుంఠంలా

# ఆరు గ్యారంటీలు

### ఆగర్భ శ్రీమంతుడికి, భూగర్భ కార్మికుడికి మధ్యే పోటీ

### మంచిర్యాల జిల్లాగా ఉండాలంటే కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించాలి

### రోడ్‌షోలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్

టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :

"సీఎం రేవంత్‌రెడ్డి ఒట్లు నమ్మేటట్టు లేదు.. ఐదు నెలల కాలంలోనే రాష్ట్రం ఆగమైంది.. అసెంబ్లీ ఎన్నికల్లో అరచేతిలో వైకుంఠంలా ఆరు గ్యారంటీలు చూపించి మోసం చేశారు.. పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో వందల కోట్ల సామ్రాజ్యం ఉన్న వ్యక్తులు ఒక వైపు, సింగరేణి కార్మికుడు ఒక్కడు ఒక వైపు ఉండి పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు" అని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అన్నారు. శనివారం పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు మద్దతుగా మంచిర్యాలలో రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ.. కోట్లకు అధిపతి అయిన గడ్డం వంశీ, సింగరేణి కార్మికుడైన కొప్పుల ఈశ్వర్ పోటీ పడుతున్నారని, ఎవరు గెలిస్తే అభివృద్ధి చేస్తారో ఓటర్లు ఆలోచించాలని కోరారు. గిరిజనులు, మారుమూల ప్రాంతాల కోసం పాత ఆదిలాబాద్ జిల్లాలో మూడు కొత్త జిల్లాలను ఏర్పాటు చేశామని తెలిపారు. కానీ పార్లమెంటు ఎన్నికల తెల్లారే వాటిని రద్దు చేస్తానని ముఖ్యమంత్రి అంటున్నాడని.. ఇప్పుడు మళ్లీ మనం ఆదిలాబాద్ దారి పట్టాలా? 100, 150 కిలోమీటర్లు నడవాలా? అని ప్రశ్నించారు. మంచిర్యాల జిల్లా ఉండాలంటే కొప్పుల ఈశ్వర్‌ను పెద్దపల్లి ఎంపీగా గెలిపించాలని.. బీఆర్ఎస్ పార్టీకి ఓటెయ్యాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సాగు, తాగు నీరు, కరెంట్ కనపడతలేవన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలుగాని ఆరు గ్యారంటీల తో తెలంగాణ ప్రజలను మోసం చేసిందన్నారు. బస్సు ఫ్రీతో ఆడోళ్లు




సిగలు పట్టుకుని కొట్టుకుంటున్నారని, ఆటో రిక్షా కార్మికుల బతుకులు ఆగమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి ఎక్కడికి పోయినా దేవుళ్ల మీద ఒట్టు పెట్టి హామీల వర్షం కురిపిస్తున్నారని, కానీ ఒక్క హామీ కూడా అమలు చేస్తలేరని తెలిపారు. మున్సిపాలిటీలకు, పంచాయతీలకు ఫండ్స్ లేక చెత్తగా తయారయ్యాయన్నారు. రైతులకు మద్దతు ధరతో పాటు బోనస్ ఇస్తామని చెప్పి బోగస్ చేశారన్నారు. స్ట్రీట్ లైట్లు పోతే రిపేర్లు చేసే పరిస్థితి లేదని, కేసీఆర్ కిట్టు, విదేశీ విద్య సాయం ఇలా అన్నీ బంద్ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో అమలు చేసిన అన్ని అభివృద్ధి పనులనూ ఆపేశారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దావోస్ పోయి అదానీతో అగ్రిమెంట్ చేసుకున్నారని, బీజేపీ ప్రభుత్వం మళ్లీ వస్తే సింగరేణిని ప్రయివేట్‌పరం చేస్తారని తెలిపారు. గోదావరిని తీసుకుపోయి తమిళనాడుకు ఇస్తామన్నా కూడా సీఎం ఎందుకు నోరు మెదపట్లేదని ప్రశ్నించారు. కేసులకు, జైళ్లకు కేసీఆర్ భయపడడని, ఎన్నో కేసులు ఎన్నో ఉద్యమాలు చేసి తెలంగాణ తీసుకొచ్చాడని తెలిపారు. తాను భయపడితే తెలంగాణ వచ్చేదా? ఒకసారి ప్రజలు గమనించాలని గుర్తు చేశారు. తెలంగాణకు అన్యాయం జరిగితే తన ప్రాణాలను అడ్డుపెట్టి అయినా ప్రజల కోసం కొట్లాడుతానన్నారు.

# రాష్ట్రంలో నిశ్శబ్ద విప్లవం

టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :

రాష్ట్రంలో జరుగనున్న పార్లమెంటు ఎన్నికల్లో 8 సీట్లలో బీజేపీ గెలిచేలా కాంగ్రెస్, 8 సీట్లలో కాంగ్రెస్ గెలిచేలా బీజేపీ రహస్య ఒప్పందం చేసుకున్నాయని మాజీ మంత్రి, సిద్దిపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే టి. హరీశ్‌రావు ఘాటుగా విమర్శించారు. పార్లమెంటు ఎన్నికల తర్వాత రేవంత్‌రెడ్డి బిజెపిలోకి వెళతారని ఆ పార్టీ నేతలు అర్వింద్, మహేశ్వర్ రెడ్డి అంటున్నా రేవత్ ఎందుకు ఖండించడం లేదని నిలదీశారు. హైదరాబాద్‌ను ఉమ్మడి రాజధానిగా కొనసాగించాలని సమైక్యవాదులు ఒక వైపు కోరుతున్న నేపథ్యంలో మరో వైపు రేవంత్ రెడ్డికి ఆంధ్రా మూలాలు ఉన్నందున తెలంగాణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హరీశ్‌రావు పేర్కొన్నారు. టియుడబ్ల్యుజె ఆధ్వర్యంలో బషీర్‌బాగ్‌లోని దేశోద్ధారక భవన్‌లో శనివారం నిర్వహించిన 'మీట్ ద ప్రెస్'లో పాల్గొన్న హరీశ్‌రావు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని తీవ్రస్థాయిలో విమర్శించారు. ఆరు నెలల కాంగ్రెస్ పాలనలో ప్రతి రంగంలో విఫలం కావడంతో ప్రజల్లో మార్పు మొదలైందని, తద్వారా రాష్ట్రంలో నిశ్శబ్ద విప్లవం రాబోతోందని పేర్కొన్నారు. ఇప్పుడు ప్రజలు కెసిఆర్‌ను, ఆయన పాలనను గుర్తు చేసుకుంటున్నారని చెప్పారు. తెలంగాణ ప్రయోజనాలను కాపాడుకోడానికి బీఆర్ఎస్ గెలవాలని ప్రజలు బలంగా కోరుకుంటున్నారని అన్నారు. రాష్ట్రంలో పరిపాలన సక్రమంగా లేదు గానీ పగ ప్రతీకారాలు కనిపిస్తున్నాయి. ప్రజాపాలన అట్టర్ ప్లాప్ అయ్యిందని, ప్రజాపాలనలో 3.50 లక్షల దరఖాస్తులు వచ్చాయని అన్నారు. వాటిలో ఎన్ని పరిష్కరించారో శ్వేతపత్రం విడుదల చేయాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. ప్రతిపక్షాల గొంతు నొక్కడమే రేవంత్‌రెడ్డి పనిగా పెట్టుకున్నాడని, తమ సోషల్ మీడియా కార్యకర్తలను వేధిస్తున్నారని మండిపడ్డారు. కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వం వచ్చే అవకాశం ఉందని, రాష్ట్రంలో బిఆర్ఎస్‌కు భారీ మెజార్టీతో అధిక స్థానాల్లో విజయం అందిస్తే రాష్ట్ర ప్రయోజనాను బీఆర్ఎస్ కాపాడుతుందని అన్నారు. విజ్ఞతతో ఓటర్లు ఆలోచించి ఓటు వేయాలని అన్నారు. ఆరు



గ్యారంటీలను అమలు చేయని కాంగ్రెస్‌కు ఓటెందుకు వేయాలని ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థులను నిలదీయాలని పిలుపునిచ్చారు. హామీల అమలుకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన బాండు పేపర్ బౌన్స్ అయినప్పుడు అందుకు శిక్ష వేయాలని ప్రజలే నిర్ణయించారని అన్నారు. ఢిల్లీకి మూటలు పంపడంలో ఉన్న శ్రద్ధ హామీల అమలుపైనా, పరిపాలనపైనా లేదని విమర్శించారు. గత ప్రభుత్వంలో కేసీఆర్ పరిపాలన వికేంద్రీకణ కోసం ఏర్పాటు చేసిన జిల్లాలను రద్దు చేస్తానని రేవంత్‌రెడ్డి చెబుతన్నది రాష్ట్రం ముందుకు పోవడమా..? వెనక్కి పోవడమా..? అని ప్రశ్నించారు. బీజేపీ, కాంగ్రెస్‌లు రాజకీయ ప్రయోజనాల కోసం ఏడు మండలాలను ఏపీకి ఇచ్చి ఇప్పుడు వాటిని తెలంగాణలో కలుపుతామని చెప్పడం తెలంగాణ ప్రజలను మోసగించడం కాదా అని హరీశ్‌రావు నిలదీశారు. కేసీఆర్ రైతుబంధు, రైతుబీమా, రైతులకు ఉచిత కరెంటు, మెడికల్ కాలేజీలు, కొత్త జిల్లాలు, కేసీఆర్ కిట్, తాగు నీళ్లు ఇస్తే తెలంగాణకు ఏమీ ఇవ్వని బీజేపీ ఏ ముఖం పెట్టుకుని ఓట్లు అడుగుతుందని అడిగారు. కేసీఆర్ తెలంగాణను దక్షిణ భారత ధాన్యాగారంగా మార్చితే వడ్లు కొనకుండా వివక్ష చూపారని ధ్వజమెత్తారు. కేసీఆర్ బస్సుయాత్రకు ప్రజల్లో ఆదరణ లభిస్తోందని, ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ కంటే బీఆర్ఎస్‌కే ఎక్కువ వస్తాయని హరీశ్‌రావు ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. కవిత అరస్ట్ కాలేదు కాబట్టి బీజేపీ, బీఆర్ఎస్ ఒకటని అబద్ధాలు చెప్పి మైనారిటీ ఓట్లు సంపాదించుకున్న కాంగ్రెస్ నేతలు ఇప్పుడు కవిత అరెస్టయ్యారు కాబట్టి ఏం సమాధానం చెబుతారని చురకలు అంటించారు. రేవంత్ మైనారిటీలను మోసం చేస్తున్నారని, కేబినెట్లో మైనారిటీ ఒక్కరిని కూడా తీసుకోలేదని, రంజాన్ తోఫా నిలిపేశారని గుర్తు చేశారు. మీట్ ద ప్రెస్‌లో టియుడబ్ల్యుజె రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ, ఎన్‌డిటివి జర్నలిస్టు ఉమా సుధీర్ పాల్గొన్నారు.

# సోమవారం నుంచి వర్షాలు

టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :



మండుతున్న ఎండలతో బెంబేలెత్తిపోతున్న రాష్ట్ర ప్రజలకు వాతావరణ శాఖ తీపికబురం దించింది. సోమవారం నుంచి వాతావరణం చల్లబడనున్నట్టు తెలిపింది. రాష్ట్రంలో ఒక మోస్తర నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నట్టు వెల్లడించింది. అయితే మరో 24గంటలు రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు ఇదే విధంగా కొనసాగుతాయని , వడగాల్పల తీవ్రత కూడా అధికంగా ఉంటుందని ప్రజలు జాగ్రత్తగా ఉండాలని కూడా హెచ్చరికలు చేసింది. గ్రేటర్ హైదరాబాద్‌లో కూడా 44 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నదవుతున్నాయి. గ్రేటర్‌కు ఆదివారం ఆరెంజ్ అలర్ట్ జారీ చేశామని, అలాగే సోమవారం నుంచి ఎల్లో అలర్ట్ వస్తుందని వాతావరణ శాఖ తెలిపింది. మే 7, 8 తేదీల్లో ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. నిర్మల్, జగిత్యాల, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, జోగులాంబ గద్వాల్ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ విధించామని వాతావరణ శాఖ స్పష్టం చేసింది. ఉదయం 12 గంటల నుంచి సాయంత్రం 3 గంటల దాకా ఎవరు బయటకు రావద్దని వాతావరణ శాఖ అధికారులు విజ్ఞప్తి చేశారు. అత్యవసరం అయితే తప్ప ఇంటి నుంచి బయటకు రావొద్దని హెచ్చరించారు. ఒకవైపు పెరిగిన ఈ ఎండలతో బయటకు వచ్చే పరిస్థితి కనిపించడం లేదని ప్రజలు వాపోతున్నారు. ఎండ వేడి నుంచి రక్షణ పొందేందుకు చల్లని వస్తువులు సేవిస్తే మంచిదని, కొబ్బరి బొండాం, మంచినీళ్లు, మజ్జిగ, లస్సీ వంటి పానీయాలు సేవిస్తే ఎండ దెబ్బ నుంచి రక్షణ పొందవచ్చని వైద్యులు సూచిస్తున్నారు.

### జగిత్యాలలో అత్యధికం ఉష్ణోగ్రతలు

అత్యధికంగా జగిత్యాల జిల్లాలో భానుడు భగభగ మండుతున్నాడు. ఈ జిల్లాలో గత రెండు రోజులుగా ఉష్ణోగ్రతలు 46 డిగ్రీలు దాటాయి. శనివారం కూడా ఉదయం నుంచే ఉక్కపోతతో 46.8 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదైంది. ఈ జిల్లాలోని అల్లిపుర, వీణవంక ప్రాంతాలలో కూడా 46.8డిగ్రీలు నమోదయ్యాయి. ఎండ తాకిడికి రహదారులు బోసిపోతున్నాయి. అత్యవసరం ఉంటే తప్ప జనం బయటకు రావటం లేదు. చిన్న పిల్లలు, వృద్ధులు ఉక్కపోతతో అల్లాడుతున్నారు. మరోవైపు జగిత్యాలతో పాటే మరికొన్ని ప్రాంతాల్లో కూడా శనివారం ఉష్ణోగ్రతలు 46.7 డిగ్రీలుగా నమోదయ్యాయి. కరీంనగర్ జిల్లా జమ్మికుంట, నల్లగొండ జిల్లా తెల్దేవరపల్లిలో 46.7డిగ్రీలు నమోదయ్యాయి. , నారాయణపేట 46.4 డిగ్రీలు, నిజామాబాద్ 46.4 డిగ్రీలు, పెద్దపల్లిలో 46.1 డిగ్రీ, కామారెడ్డి, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లో 45.9 డిగ్రీలుగా ఉష్ణోగ్రతలు ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా అత్యధికంగానే ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. ఈ క్రమంలో ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులు ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తున్నారు.



జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

ఆదివారం,
05-05-2024

2


## అవకాశవాద మతోన్మాద పార్టీలను ఓడించండి



### సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మల్లు లక్ష్మి

టైమ్స్ ఆఫ్ వార్త - జాజిరెడ్డిగూడెం

పార్లమెంట్ ఎన్నికల్లో అవకాశవాద మతోన్మాద పార్టీలకు వ్యతిరేకంగా ఓట్లు వేసి సిపిఐ (ఎం) పార్టీని గెలిపించి మతతత్వ పార్టీలకు ఓటమి రూపంలో బుద్ధి చెప్పాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మల్లు లక్ష్మి అన్నారు. శనివారం మండల కేంద్రంలో భువనగిరి పార్లమెంట్ సిపిఐ(ఎం) పార్టీ అభ్యర్థి ఎండి జహంగీర్ ని గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...తుంగతుర్తి నియోజకవర్గం పోరాటాల నిలయామని పేదల అభివృద్ధి కోసం ఎల్లవేళలా పోరాటం చేస్తున్న సిపిఐ(ఎం) పార్టీని ప్రజలు ఆదరించాలన్నారు. అలనాడు భూమికోసం భుక్తి కోసం పేదల విముక్తి కోసం పోరాటాల నిలయము అర్వపల్లి అని ప్రజలకు గుర్తు చేశారు. కాబట్టి ప్రజలు జహంగీర్ కు ఓటు వేసి పోరాటాల నేలయమైన భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి జహంగీర్ ను గెలిపించాలన్నారు. అవకాశవాద మతోన్మాద పార్టీలను ఓడించాలన్నారు అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా పేద ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. ఇలాంటి ప్రభుత్వాలను నేడు జరగనున్న ఎంపీ ఎన్నికల్లో ప్రజలు ఓడించాలన్నారు. కావున భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో మతతత్వ బిజెపిని ఓడించి ప్రజలు జహంగీర్ ను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వజ్జె శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చెరుకు ఏకలక్ష్మి, కొప్పోజు సరోజ,నరసింహారావు, నిమ్మనగోటి అబ్బులు,వజ్జె సైదులు,దేవరకొండ యాదగిరి,శిగ శ్రీను, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్నికల విధులు సమర్థవంతంగా నిర్వహించాలి

### మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి



మెదక్ పార్లమెంట్ఎన్నికల్లో అధికారులు, సిబ్బంది తమ విధులను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్రాహుల్రాజ్ అన్నారు. జిల్లాలోని పీవో, ఏపీవోలు పోలింగ్ సిబ్బందికి మెదక్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో రెండోసారి నిర్వహించిన ఎన్నికల శిక్షణా కార్యక్రమంలో ఆయన దిశానిర్దేశం చేశారు. ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు, సిబ్బంది ట్రైనింగ్ క్లాస్లకు తప్పని సరిగా హాజరు కావాలన్నారు. మాక్ పోలింగ్ ఉదయం 5.30 గంటలలోగా పూర్తి చేయాలని, కనీసం ఇద్దరు ఏజెంట్లు తప్పనిసరిగా ఉండాలని సూచించారు. డిస్ట్రిబ్యూషన్ రోజు ఈవీఎంలు తీసుకొని పోలింగ్ డే పూర్తయిన తర్వాత సాయంత్రం కాగానే తిరిగి ఇవ్వాల్సిన బాధ్యత పీవోలదేనని చెప్పారు. కార్యక్రమాన్ని సాధారణ పరిశీలకులు సమీర్ మాధవ్ కుర్కోటి పరిశీలించారు. మెదక్ ఆర్డీవో రమాదేవి, తూప్రాన్ ఆర్డీవో జయచంద్ర, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, పోలింగ్ అధికారులు, సహాయక పోలింగ్ అధికారులు , ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

#### పోస్టల్ బ్యాలెట్ల సరళి పరిశీలన

పోస్టల్ బ్యాలెట్ను వినియోగించుకునే ప్రతి ఒక్కరూ తప్పకుండా గుర్తింపు కార్డులు కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్రాహుల్రాజ్అన్నారు. శుక్రవారం కలెక్టరేట్, ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటు చేసినని అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లుతో కలిసి ఆయన పరిశీలించారు. పోలింగ్ కేంద్రం వద్ద ఎలాంటి సమస్యలు రాకుండా చూడాలన్నారు. కార్యక్రమం లో ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

#### ఈవీఎంల రెండో ర్యాండమైజేషన్ పూర్తి

మెదక్పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి ఈవీఎంల రెండో ర్యాండమైజేషన్ప్రక్రియ పూర్తయినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. శుక్రవారం ఎన్నికల సాధారణ పరిశీలకుడు సమీర్ మాధవ్ కుర్కోటి, రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో రెండో ఈవీఎంల ర్యాండమైజేషన్ ప్రక్రియను పూర్తి చేశామన్నారు. 2,124 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి మొత్తం 7,961 బ్యాలెట్, 2,652 కంట్రోల్ యూనిట్లు, 2,970 వీవీ ప్యాట్ల రెండో ర్యాండమైజేషన్ ద్వారా ఆయా అసెంబ్లీ నియోజకవర్గాలకు కేటాయించడం జరిగిందని వివరించారు.

# ఎండకాలం మండే కాలం వచ్చి పడింది


### పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రతలు వహించండి

### మెదక్ జిల్లా సమాచార హక్కు వికాస సమితి

### కాన్వెన్సీ మెంబర్ బైండ్ల లక్ష్మణ్

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి

తెలంగాణ రాష్ట్రంతో పాటు ఉమ్మడి మెదక్ జిల్లాలో ఎండాకాలం మండే కాలం వచ్చి పడింది. ఫిబ్రవరి నెల నుంచే సూర్యుడు తన ప్రతాపాన్ని చూపెట్టడం మొదలుపెట్టాడు. అప్పటినుంచి రోజుకు ఎండలు మరింత ముదురుతున్నాయి. ప్రజలు బయటకు రావాలంటే జంకుతున్నారు. ఎండాకాలంలో అనేక రుగ్మతలు మొదలవుతున్నాయి. పిల్లలు వృద్ధులు స్త్రీలు అతి జాగ్రత్త వహించవలసిన కాలం. ఎండలకు ఉష్ణోగ్రతలు పెరిగి అనారోగ్యాలు వచ్చే అవకాశం ఉంది. అందుకే కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే ఎండాకాలన్ని సమర్థవంతంగా ఎదుర్కోవచ్చు. ఒకప్పుడు మండే ఎండలు అంటే 35 డిగ్రీలు దాటాలి. అది మే నెలలో ఉండేవి కానీ ఇప్పుడు మరింత ముందుగానే వేసే మొదలవుతుంది. మరి ఈ ఏడాది 2024 అయితే ఫిబ్రవరి చివరి వారం నుంచే సూర్య భగవానుడి ప్రతాపం మొదలైంది. 40 డిగ్రీలకు పైగా వేడి నమోదు కావడం మామూలు అయిపోయింది. మన జీవన విధానము మారే పకృతిక అనుగుణంగా మారకపోతే ప్రాణాలకే ప్రమాదం రావచ్చు. వేసవిలో ఎక్కువ తీసుకోవాల్సిన ఆహారం మీద కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వైద్య నిపులు సూచిస్తున్నారు. భానుడు మండిపడుతున్నాడు. దీనివలన సూర్యుడు నుంచి వెలువడే అతిలోక కిరణాల వల్ల చర్మంపై ముడతలు ఏర్పడే ప్రమాదం ఉంది. ఈ కిరణాలు చర్మం లోపలి పొరల్లోకి చొచ్చుకపోయి కులార్జెన్ను దెబ్బతిస్తాయి. దీంతో చర్మంపై ముడతలు ఏర్పడతాయి కనుక సాధ్యమైనంత వరకు ఎండ ఎక్కువగా ఉండే సమయాల్లో బయటకు వెళ్లకుండా ఉంటే మంచిది. తేలికగా జీర్ణం అయ్యే ఆహారాన్ని కొంచెం కొంచెం తీసుకోండి విలువైన పోషకాలు ఉండే పుచ్చకాయ ద్రాక్ష కర్బుజా లాంటి పనుల రసాలు ఎక్కువ తీసుకోండి.



సాధ్యమైనంత వరకు మధ్యాహ్నం వేళలో బయటకు రాకుండా ప్లాన్ చేసుకోండి. తప్పనిసరి పరిస్థితుల్లో రావాల్సి వస్తే మధ్య మధ్యలో చల్లని మజ్జిగ కొబ్బరినీరు తాగడం మరింత మంచిది. దీనివల్ల దేహంలోని వేడి తగ్గడంతో పాటు విలువైన పోషకాలు లభిస్తాయి చర్మం తాజాగా ఉంటుంది. ఇల్లు దాటకుండా ఉంటే కనీసం రెండు లీటర్లు బయటకు వెళ్లే వాళ్ళు మరో లీటరు అదనంగా మంచినీళ్లు తాగాలి. అలసటగా ఉందని అనిపిస్తే తాజా పళ్ళ రసాలు తీసుకోవాలి ఎండాకాలం బయటకు వెళ్ళవలసి వచ్చినప్పుడు గొడుగు సన్ స్క్రీన్ లోషన్స్ క్యాప్ వదలైన దుస్తులు ధరించాలి. తేలికైన వదులుగా ఉన్న లేత రంగుల వస్త్రాలు ధరించాలి ఆల్కహాల్ కాఫీ టీల వంటివి డిహైడ్రేషన్ కలిగిస్తాయి కనుక వేసావులో వాటికి దూరంగా ఉండాలి.

ఎండలో ఎక్కువ శ్రమతో కూడిన పనులు నివారించగలిగితే మంచిది అప్పుడప్పుడు విశ్రాంతి తీసుకోవడం శ్రేయస్కారం వడదెబ్బ తలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. వడదెబ్బ తగిలితే వెంటనే వైద్యుని సంప్రదించాలి వేషంలో దాహార్తిని తీర్చే చల్లటి నీరు నిమ్మరసం కొబ్బరి బొండాలతో పాటు మజ్జిగ తీసుకోవడం ఎంతో మేలు అలాగే కీరదోస క్యారెట్ బీట్రూట్ లాంటి పచ్చి కూరగాయలను కూడా తినవచ్చు.

ఎండలో ఎక్కువసేపు గడపాల్సి వస్తే మాత్రం ఈ జాగ్రత్తలు అన్ని పాటించండి ఎక్కువ చెమట పట్టే వాళ్ళు రోజుకు రెండుసార్లు స్నానం చేయాలి స్నానం చేసేటప్పుడు తేమ కలిగిన సభ్యులకు బదులు వేపా ఔషధాలు కలిగిన సభ్యులను ఉపయోగిస్తే చెమట దుర్వాసన మాయం చేయవచ్చు. ఎండాకాలంలో సింథటిక్ వస్త్రాల జోలికి వెళ్లకపోవడం ఉత్తమం నోరు దుస్తులను ధరించడం శ్రేయస్కారం నూనె పదార్థాలు వేపుళ్ళు కారం మసాలాలు వీలైనంత వరకు తగ్గించాలి. తేలిగ్గా జీర్ణమయ్యే ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలి వీలైనంతవరకు మాంసాహారాన్ని తీసుకోకపోవడం మంచిది స్పీచ్ ఎక్కువగా ఉన్న హ హారాలను తీసుకోవాలి.



## పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకున్నా

### మెదక్ జిల్లా ఎస్.పి డా. బి.బాలస్వామి

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి



మెదక్ ఆర్ డి ఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూతులో జిల్లా ఎ స్పీ డా. బి. బాలస్వామి తన ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా స్వామ్య దేశంలో ఓటు హక్కు చాలా ప్రాధా న్యం ఉందని పౌరులు ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం బాలురాజ్ జూనియర్ కళాశాలలోఏర్పాటు చేసిన ఈవీఎం కేంద్రాన్ని సందర్శించారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న జిల్లా అదనపు ఎన్నికల అధికారి అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి

సాధారణ ఎన్నికలు 2024, నియమావళి అమలులో బాగంగా శనివారం ఆర్డిఓ మెదక్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రం లో జిల్లా అదనపు ఎన్నికల అధికారి/అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు, తన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ పద్ధతిలో ఓటు హక్కు వినియోగించుకున్నారు. వేలుకు సిరా చుక్క చూపిస్తూ ప్రజలంతా తమ అమూల్యమైన ఓటు ను వినియోగించుకోవాలన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్ జిల్లా 100 శాతం ఓటింగ్ లక్ష్యంతో ముందుకు వెళ్లాలని , మే 13 న ఓటర్లు ,తమకు కేటయించిన పోలింగ్ కేంద్రాల్లో కి వెళ్లి స్వచ్ఛందంగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు.



## మెదక్లో మేధావుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం

### హాజరుకానున్న మాజీ గవర్నర్ డాక్టర్ తమిళ్ సై

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి



మెదక్ జిల్లా పత్రికా సోదరులకు మీడియా మిత్రులకు నమస్కారం మేధావుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో భాగంగా మన మెదక్ పట్టణానికి తెలంగాణ రాష్ట్ర మాజీ గవర్నర్ డాక్టర్ తమిళ్ సై గారు విచ్చేయుచున్నారు మెదక్ పార్లమెంట్ ప్రబారి బసవ లక్ష్మీ నరసయ్య గారు మెదక్ పార్లమెంట్ భారతీయ జనతా పార్టీ అభ్యర్థి మాధవనేని రఘునందన్ రావు గారు సంగారెడ్డి సిద్దిపేట్ మెదక్ జిల్లాల అధ్యక్షుల తో పాటు మెదక్ పార్లమెంటు నియోజకవర్గం వివిధ క్షేత్ర ఇన్చార్జిల వారు మేధావుల సమ్మేళనానికి విచ్చేయు చున్న సందర్భంగా మెదక్ పాత్రికేయ మిత్రులకు పేరుపేరునా ఇదే ఆహ్వానంగా భావించి రావలసిందిగా విజ్ఞప్తి సమయము 6 గంటల నుండి 8 గంటల వరకు అనంతరం భోజన కార్యక్రమము చేసుకొని వెళ్లవలసిందిగా వినతి

## దళిత సమ్మేళన్ని జయప్రదం చేయండి

### కొండాపురం జగన్

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి



మెదక్ పట్టణం మాయా గార్డెన్లో 5న సాయంత్రం 5 గంటలకు నిర్వహించ తలపెట్టిన మెదక్ పార్లమెంట్ స్థాయి దళిత సమ్మేళనాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరుతున్నాం. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముఖ్యఅతిథిగా కొల్లార్ (కర్ణాటక) ఎంపీ మునిస్వామి గారు, పార్లమెంట్ బిజెపి అభ్యర్థి మాధవనేని రఘునందన్ రావు గారు, పార్లమెంట్ కోఆర్డినేటర్ కొప్పు భాష గారు విచ్చేయుచున్నరు. కావున దళితులు దళిత మేధావులు, దళిత నాయకులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాల్సిందిగా బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చా మాజీ ప్రధాన కార్యదర్శి కొండాపురం జగన్ గారు పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈ విలేకరుల సమావేశంలో బిజెపి మెదక్ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ గారు, మెదక్ పార్లమెంట్ ఎస్సీ మోర్చా ఇంచార్జ్ మంకిడి స్వామి మెదక్ జిల్లా దళిత మోర్చా అధ్యక్షుడు యాదగిరి దళిత మోర్చా నాయకులు వరప్రసాద్, సురేష్, నత్తి శివకుమార్ పాల్గొనడం జరిగింది.

## పని వేళలు మార్చకపోతే ఆందోళనలు ఉధృతం

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

వేసవికాలం ఎండ తీవ్రత అధికంగా ఉన్న నేపథ్యంలో సింగరేణి లోని ఓసిపి కార్మికుల పనివేళలు మార్చాలని విన్నవించిన యాజమాన్యం స్పందించడం లేదని, పని వేళలు మార్చకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు భీమానాథుని సుదర్శన్ లు స్పష్టం చేశారు. శనివారం ఏరియాలోని కేకే ఓసిపి పై నల్ల బ్యాడ్జీలు ధరించి, నిరసన తెలిపి, అనంతరం ఓసిపి యాజమాన్యానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్రంలో సింగరేణిలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉందని, 46 నుండి 45 డిగ్రీల పైన ఉష్ణోగ్రతలు నమోదవుతున్నయని, దీంతో కార్మికులు అస్వస్థకు గురైయ్యే అవకాశం ఉందన్నారు. ధర్నాలు చేసి,వినతిపత్రాలు ఇచ్చి యాజమాన్యం దృష్టికి సమస్యను తీసుకెళ్లిన ఫలితం లేదని



ఆరోపించారు. ఇకనైనా యాజమాన్యం పని వేళలు మార్చకపోతే ధర్నాలు, అర్ధనగ్న ప్రదర్శనలు తదితర పోరాటాలతో ఆందోళనలు ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు కంది శ్రీనివాస్, ప్రభాకర్, సంపత్, బానయ్య, రాజేష్ యాదవ్, కోటయ్య,సత్యనారాయణ, తిరుపతి, రవి, సురేష్, శ్రీనివాస్, ఎస్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిని ఆహుతైన గుడిసెలు.



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్.

మాక్లూర్ మండల మామిడిపల్లి గ్రామంలో గుడుసెలు అగ్నికి ఆహుతయ్యాయి. స్థానికులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలాయున్నాయి. మామిడిపల్లి గ్రామానికి చెందిన గంగోని సంతోష్, ప్రణీత్ చిట్టెం గుణవంతు చిట్టెం శంకర్, చిట్టెం శేఖర్, చిట్టెం చిన్నయ్య, గుడిసెలకు నిప్పంటుకుని పూర్తిగా కాలి బూడిదయ్యాయి బాధితులకు చెందిన ఫ్రీజ్లు, కూలర్లు, ఫర్నిచర్, ఇతర వస్తువులు అలాగే పురాతన ఇండ్లకు చెందిన టేకు దులాలు, కిటికీలు దర్వాజ్ చౌకట్లు పిర్తిగా కాలి బుదయ్యాయి. మాక్లూర్ ఆర్ ఐ షఫీ సంఘటన స్థలానికి చేరుకొని పంచనామ జరిపినట్లు సమాచారం.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం,
05-05-2024



# కార్మిక సంక్షేమాన్ని మరిచిన గెలిచిన సంఘాలు

## హెచ్‌ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్

## యూనియన్ ఏరియా నూతన ఉపాధ్యక్షుడిగా జె. శ్రీనివాస్



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:

సింగరేణిలో గెలిచి నాలుగు నెలలైనా గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు గుర్తింపు పత్రం తీసుకోకుండా, కార్మికుల హక్కులు, సంక్షేమం మరిచి, అధికారులతో కుమ్మక్కై, ఏ పని చేయకుండా కార్మికుల సంక్షేమాన్ని విస్మరించారని సింగరేణి మైనర్స్ అండ్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ (హెచ్‌ఎంఎస్) ప్రధాన కార్యదర్శి, హెచ్‌ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రియాజ్ అహ్మద్ ఆరోపించారు. శనివారం పట్టణంలోని యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశానికి బోనాల శ్రీనివాస్ అధ్యక్ష వహించగా,సమావేశంలో యూనియన్ ఏరియా నూతన ఉపాధ్యక్షుడిగా జక్కినబోయిన శ్రీనివాస్(జె శ్రీనివాస్)ను నియమించారు. అదేవిధంగా ఏరియాలోని కేకే ఓసిపి యూనియన్ పిట్ కార్యదర్శి మౌనిక, సిఎస్పి పిట్ కార్యదర్శిగా చొప్పరి రామస్వామి లను నియమించారు. అనంతరం రియాజ్ అహ్మద్ మాట్లాడుతూ, ఏరియాకు రెండు గనులు వెంటనే కేటాయించాలని, తద్వారా ఏరియాలో ఎంప్లాయిమెంట్ పెరుగుతుందన్నారు. అదే విధంగా గతంలో లాగా పరుగు పరీక్ష నిర్వహించి, నూతన ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు. సింగరేణిలో 60 వేల క్వార్టర్లు ఉంటే కార్మికులు 40 వేలు ఉన్నారని, మిగిలిన 20వేల రూపాయలు క్వార్టర్లు ఎటుపోయాయని ప్రశ్నించారు. రాజకీయ నాయకులు సిఫార్సుతో సింగరేణికి సంబంధం లేని వ్యక్తులకు మంచి మంచి క్వార్టర్లు కేటాయిస్తూ, కార్మికులకు రిజెక్టెడ్ క్వార్టర్లు ఇస్తున్నారని ఆరోపించారు.సింగరేణిలో సర్ఫేస్ డిప్యూటేషన్ల దందా కొనసాగుతుందని, సర్ఫేస్ లో ఖాళీలు ఉంటే సీనియర్ అండర్ గ్రౌండ్ కార్మికులచే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.సింగరేణిలో రాజకీయ జోక్యం వలన గత గుర్తింపు సంఘం కనుమరుగైందని, ఇప్పుడు ఐఎన్టీయూసీ అదే రాజకీయ జోక్యాన్ని కొనసాగిస్తే, వారికి అదే శాస్తి జరుగుతుందని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు వెల్ది సుదర్శన్, ఎర్ర శ్రీనివాస్ రెడ్డి, నవీన్, ముఖేష్, శ్రీరాంపూర్ ఏరియా ఉపాధ్యక్షుడు తిప్పారపు సారయ్య, నాయకులు అనిల్ రెడ్డి, నామాల శ్రీనివాస్, కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షుడు ఎండి గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# మానుకోట గడ్డపై కాషాయపు జెండా ఎగురవేయడం ఖాయం

## బిజెపి దంతాలపల్లి మండల అధ్యక్షులు సందెల శ్రీనివాస్



టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

దంతాలపల్లి మండల కేంద్రంలో ఈరోజు భారతీయ జనతా పార్టీ నాయకులు మహబూబాబాద్ బిజెపి పార్లమెంట్ అభ్యర్థినీ భారీ మెజార్టీతోనే గెలిపించాలని కోరుతూ గ్రామంలో ఉపాధి పనిలో ఉన్న ఉపాధి కూలీలను కలిసి ఓటు అభ్యర్థించారు ఈ సందర్భంగా మండల అధ్యక్షులు సందెల శ్రీనివాస్ మాట్లాడుతూ మానుకోట పార్లమెంట్ అభ్యర్థి సీతారాం నాయక్ భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.బిజెపి అభ్యర్థి ఒక ప్రొఫెసర్ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన వ్యక్తి అని అన్నారు.నిజాయితీ నిబద్ధత క్రమశిక్షణ కలిగిన వ్యక్తి బిజెపి అభ్యర్థి అని అన్నారు. నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలే బిజెపి పార్లమెంట్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపిస్తాయని అన్నారు.కేంద్రంలో ఎన్డీఏ కూటమి 400 సీట్లు సాధించడం ఖాయం అన్నారు ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి దాసరి మురళి మండల ఉపాధ్యక్షులు అల్లం సాయికుమార్ మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు సరెడ్డి రాణి రెడ్డి,చిన్నాల ప్రవీణ్, నాగిరెడ్డి అనిల్,యల్లు దిలీప్ రెడ్డి,మల్పరాజు ఉమేష్,చీకటి విజయ్,ఉమేష్ యాదవ్ బ్రహ్మం పాల్గొన్నారు

# పెరుగన్నం పంపిణీ చేసిన ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:



పట్టణంలోని పాత బస్టాండ్ లో మేము సైతం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చలివేంద్రంలో శనివారం సింగరేణి మహిళా డిగ్రీ, జూనియర్ కళాశాలల కరస్పాండెంట్ దివంగత ముఖేష్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులు పెరుగన్నం పంపిణీ చేయగా, ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు తో కలిసి చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి హాజరై, పెరుగన్నం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ, వేసవిలో ప్రజల దాహార్తి తీర్చేందుకు మేము సైతం చేస్తున్న సేవలను కొనియాడారు. అదేవిధంగా ఈ మహత్తర కార్యక్రమానికి సహకరిస్తున్న దాతలను సైతం ఆయన అభినందించారు. మేము సైతం ఆధ్వర్యంలో చేస్తున్న సేవలను స్ఫూర్తిగా తీసుకొని, యువత సేవా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.ఈ కార్యక్రమంలో మేము సైతం అధ్యక్షుడు భూబత్తుల శ్రీనివాస్, కమిటీ సభ్యులు, పట్టణ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటమి భయంతోనే బిఆర్ఎస్, బిజెపి ఆరోపణలు

## 14 నుండి 16 ఎంపీ స్థానాలు కాంగ్రెస్ కైవసం

## పెద్దపల్లిలో రెండు లక్షల ఓట్ల మెజార్టీతో వంశీకృష్ణ గెలుపు

## చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:

బిజెపి, బిఆర్ఎస్ నేతలు ఓటమి భయంతోనే తనపై, తన కుటుంబంపై, కాంగ్రెస్ పార్టీ పై ఆరోపణలు చేస్తున్నారని చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. పట్టణంలోని ఐఎన్టీయూసీ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, బిజెపి బీఆర్ఎస్ నాయకులు ఏమి మాట్లాడాలో తెలియకనే ఒక ఇంట్లో మూడు టికెట్లు అంటూ అనవసరపు ప్రచారం నిర్వహిస్తున్నారని ఎద్దేవా చేశారు. చెన్నూరులో బాల్క సుమన్ ఓటమి కేవలం తనతోనే సాధ్యమని కాంగ్రెస్ పార్టీ పిలిచి, తనకు చెన్నూరు టికెట్ కేటాయించిందని, అదేవిధంగా బెల్లంపల్లిలో 15 సంవత్సరాలుగా కాంగ్రెస్ విజయం సాధించలేదని, అందుకే అక్కడ తన అన్న వినోద్ కు టికెట్ కేటాయించడం జరిగిందని, ఆ రెండు స్థానాల్లో తాము విజయం సాధించామని తెలిపారు. ఒకే కుటుంబంలో మూడు టికెట్లు అంటూ ఆరోపణలు చేస్తున్న బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ కెసిఆర్ ఒకే కుటుంబంలో ఆరుగిరికి టికెట్ ఇచ్చినప్పుడు ఎందుకు ప్రశ్నించలేదన్నారు. ధర్మపురి నియోజకవర్గ ప్రజలు కొప్పుల ఈశ్వరుడు ఓడిస్తే ఆయన మరలా ఎంపీగా పోటీ చేస్తున్నారని, మరొక దళిత నేతకు ఎందుకు అవకాశం ఇవ్వలేదని, ఆత్మ విమర్శ చేసుకోవాలని సూచించారు. ధర్మపురి నీటిని కేసీఆర్ ఫామ్ హౌస్ కు తరలిస్తుంటే కొప్పుల ఈశ్వర్ ఎందుకు మౌనం వహించాడని, పత్తిపాక ప్రాజెక్టు పనులు ఎందుకు ప్రారంభించలేదని ప్రశ్నించారు. సింగరేణి సంస్థ బిఐఎఫ్ఆర్ లోకి వెళ్లినప్పుడు తన తండ్రి కాకా వెంకటస్వామి కేంద్రం నుండి నిధులు తీసుకువచ్చి, సింగరేణిలో లక్ష ఉద్యోగాలను కాపాడారని, బిఆర్ఎస్ హయాంలో సింగరేణిలో 60 వేల ఉద్యోగాలు, 39 వేలకు కుదించబడ్డాయని ఆరోపించారు.తెలంగాణ ఉద్యమంలో కాకా వెంకట స్వామి, తాను కీలకపాత్ర పోషించామని గుర్తు చేశారు. కేసీఆర్ కు వ్యతిరేకంగా ఐదు సంవత్సరాలు పోరాటం చేశారన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి, తన తనయుడు గడ్డం వంశీకృష్ణ రెండు లక్షల ఓట్ల భారీ మెజారిటీతో గెలవడం ఖాయమని, అదే విధంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో 14 నుండి 16 ఎంపీ స్థానాల్లో కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తానని హామీ ఇచ్చిన బిజెపి ప్రభుత్వం ఆ హామీని విస్మరించిందని ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన అనతి కాలంలోనే 60వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల చేసిందని గుర్తు చేశారు. బిజెపి హయాంలో గ్యాస్ సిలిండర్ ద్వారా మూడింతలు అయ్యిందని, నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటడంతో ప్రజలు పెరిగిన ధరలతో సతమతమవుతున్నారన్నారు.పేద, బడుగు బలహీన ప్రజల వర్గాల ప్రజల సంక్షేమం,అభివృద్ధి కేంద్రం కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, ఐఎన్టియుసి నాయకులు కాంపెల్లి సమ్మయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సోత్కు సుదర్శన్, నాయకులు మంద తిరుమల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ పంపిణీ



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:

మండలంలోని చిర్రకుంట గ్రామపంచాయతీలో ఉపాధి హామీ కూలీలకు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గందె రాంచందర్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు, చిర్రకుంట గ్రామ మాజీ సర్పంచ్ ఓడ్నాల కొమురయ్య ల ఆధ్వర్యంలో మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు.శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉపాధి కూలీలను కలిసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ ను పెద్దపల్లి ఎంపిగా భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారం చేపట్టిన వెంటనే రాష్ట్ర ప్రజలకు నాలుగు గ్యారంటీలను అమలు చేసిందని,మరో రెండు గ్యారెంటీలు త్వరలో అమలు చేస్తుందన్నారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ 5 గ్యారంటీలను ప్రవేశపెట్టిందని దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారం వచ్చిన వెంటనే గ్యారెంటీలను తప్పక అమలు చేస్తుందని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే బడుగు బలహీన వర్గాల పార్టీ అని,కాంగ్రెస్ హయాంలో దేశ ప్రజలకు సంక్షేమ పథకాలు సమానంగా అమలు చేసి, పేద, బడుగు బలహీన వర్గాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉందని తెలిపారు. పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి అయిన గడ్డం వంశీకృష్ణ తాత కాకా వెంకటస్వామి పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారని వివరించారు. అదేవిధంగా వంశీ తండ్రి చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి సైతం పెద్దపెల్లి ఎంపీగా ఉన్నప్పుడు విశాఖ చారిటబుల్ ట్రస్టుతో గ్రామాల్లో బోర్ వెల్స్ వేయించడం, పాఠశాలలకు బెంచీలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. గడ్డం వంశీకృష్ణ పెద్దపల్లి ఎంపీగా గెలుపొందితే పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాలు అభివృద్ధిపదంలో పయనిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ రాంటెంకి విజయ, పిఎసిఎస్ డైరెక్టర్ పెద్దల రాజయ్య, సీనియర్ నాయకులు సంపత్ రావు, కామెర బాలయ్య, దుర్గం సుధాకర్, రాంటెంకి తిరుపతి, కొప్పుల రాములు, అత్తి పోశయ్య, దుర్గం మధు, మార్నేని పోశయ్య, కామెరా శ్రీకాంత్, కందూరి మల్లేష్, ఓడ్నాల చిన్న మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గూటికి చేరిన కురుమ సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీశైలం



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:

కురుమ సంఘం జిల్లా అధ్యక్షులు బిఆర్ఎస్ రాష్ట్ర యూత్ కార్యదర్శి, టిడిపి మాజీ రాష్ట్ర యూత్ కార్యదర్శి గుంట శ్రీశైలం చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి సమక్షం లో కాంగ్రెస్ గూటికి చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి శ్రీశైలం కు పార్టీ కండువా కప్పి, పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం గుంట శ్రీశైలం మాట్లాడుతూ, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా వంద రోజులలో ఇచ్చిన మాటకు కట్టుబడి ఐదు గ్యారంటీలను అమలు చేసిన సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి నియోజకవర్గ ప్రజలు మద్దతుగా నిలువాలని కోరారు. ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి సారధ్యంలో చెన్నూరు నియోజకవర్గం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని, పదవులలో లేక పోయిన ప్రజా సేవే పరమావదిగా కాక కుటుంబం అనేక సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజా సేవకు అంకిత మయ్యారని అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలలో పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణ గెలుపే లక్ష్యంగా తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, యువ నాయకులు మహిళా నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విస్తృతంగా కాంగ్రెస్ శ్రేణుల ప్రచారం



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపెల్లి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ గెలుపే లక్ష్యంగా పట్టణంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు విస్తృతంగా ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా పట్టడంలోని పాత బస్టాండ్ ఏరియాలోని 8వార్డులకు సంబంధించిన కాంగ్రెస్ పార్టీ పోలింగ్ బూత్ ఇంచార్జు, సభ్యులు సుమారు 200 మంది కలిసి పాత బస్టాండ్, యాపల్ రామన్ కాలనీలో భారీ ర్యాలీ నిర్వహిస్తూ, ప్రజలను కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ, పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి, అక్క వెంకటస్వామి మనవడు, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి తనయుడు, గడ్డం వంశీకృష్ణ ను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్, సీనియర్ నాయకుడు సోత్కు సుదర్శన్,జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద భాస్కర్, జిల్లా కార్యదర్శి బత్తుల రమేష్ మండల సింగిల్ విండో చైర్మన్ సాల్వాజీ ప్రభాకర్ రావు, సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు ఎండి ఆఫీస్, కాంగ్రెస్ నాయకులు బండి సదానందం యాదవ్, దుర్గం ప్రభాకర్, రాచర్ల రవికుమార్, పిండి ఐలయ్య, కడారి వీరస్వామి, ఆలం శంకర్, ఎండి సంజు, తుంగపిండి విజయ్, రాచర్ల గణేష్, మెండ భాస్కర్, భూబత్తుల శ్రీనివాస్, పోచంపల్లి లక్ష్మి, వనిత, కనకం రాజు, చోటా మియా, ఆకుదారి శ్రీనివాస్, ఉదయ్, నరసింహ, తూముల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి చేసే నాయకులకు పట్టం కట్టాలి


టైమ్స్ ఆఫ్ వార్త-భిక్కనూర్





అభివృద్ధి చేసే నాయకులకు పట్టం కట్టాలని కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి పేర్కొన్నారు. బిక్కనూర్ లో బిజెపి కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. అన్ని వర్గాల సంక్షేమానికి ప్రధాని మోదీ ఎన్నో పథకాలను అమలు చేస్తున్నారని గుర్తు చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో జహీరాబాద్ బిజెపి అభ్యర్థి బీబీ పటేల్ ను గెలిపించాలని కోరారు. మోదీ అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించాలని కార్యకర్తలను సూచించారు. ఈ కార్యక్రమంలో బిక్కనూర్ మండల అధ్యక్షుడు ఉప్పరి రమేష్, కామారెడ్డి అసెంబ్లీ ప్రబారి రాజేశ్వర్, అసెంబ్లీ కన్వీనర్ కుంటలక్ష్మారెడ్డి, విపుల్ రాజశేఖర్ రెడ్డి, జైపాల్ రెడ్డి, మాలే లక్ష్మి, ఎస్.కె పేజల్, చిన్నోళ్ల శంకర్, బసవ రెడ్డి, బండి రాములు, శ్రీనివాస్ రెడ్డి, వివిధ గ్రామ అధ్యక్షులు బూత్ అధ్యక్షుడు కార్యకర్తలు పెద్ద సంఖ్యలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం



టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

మండలంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న 6 గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరించారు. పార్లమెంట్ ఎన్నికల్లో జహీరాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షెట్కర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మైపాల్ రెడ్డి, భూమయ్య, లింబాద్రి, నరసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం,
05-05-2024



# కమిషనింగ్ ప్రక్రియ పరిశీలన

## డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను సందర్శించిన కలెక్టర్



**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్**

పార్లమెంటు ఎన్నికల నిర్వహణ ఏర్పాట్ల పరిశీలనలో భాగంగా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శనివారం డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను సందర్శించారు. ఓట్ల లెక్కింపు చేపట్టనున్న సీఎంసీ కళాశాలలోనే నిజామాబాద్ పార్లమెంటు సెగ్మెంట్ పరిధిలోని నిజామాబాద్ అర్బన్, నిజామాబాద్ రూరల్ అసెంబ్లీ నియోజకవర్గాల డిస్ట్రిబ్యూషన్, రిసీవింగ్ సెంటర్లను నిర్వహిస్తున్నారు. ఈ మేరకు కలెక్టర్ శనివారం ఈ కేంద్రాలను సందర్శించి కమిషనింగ్ ప్రక్రియను నిశితంగా పరిశీలన జరిపారు. అదేవిధంగా బోధన్ పట్టణం విజయ మేరీ పాఠశాలలోని డిస్ట్రిబ్యూషన్ సెంటర్లో కొనసాగుతున్న కమిషనింగ్ ప్రక్రియను క్షేత్ర స్థాయిలో పరిశీలన జరిపి అధికారులకు సూచనలు చేశారు. బ్యాలెట్ యూనిట్లు, వివి.ప్యాట్లలో బ్యాలెట్ పేపరు, అభ్యర్థులకు కేటాయించబడిన ఎన్నికల గుర్తులను అమరుస్తున్న తీరును పరిశీలించారు. ఈ నెల 13న జరుగనున్న పోలింగ్ కోసం ఈవీఎంలను అన్ని విధాలుగా సిద్ధం చేయాలని, ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా కమిషనింగ్ ప్రక్రియను జాగ్రత్తగా నిర్వహించాలని కలెక్టర్ హితవు పలికారు. పోలింగ్ కేంద్రాల వారీగా కమిషనింగ్ జరిపించాలని సహాయ రిటర్నింగ్ అధికారులకు సూచించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలు తు.చ తప్పకుండా అమలయ్యేలా చూడాలన్నారు. ఈవీఎంలలో అమర్చే పవర్ ప్యాక్స్, రోల్స్ సరిపడా ఉన్నాయా అని ఆరా తీసిన కలెక్టర్, అవసరమైన పక్షంలో మరిన్ని సమకూరుస్తామని అన్నారు. కాగా, బోధన్ పట్టణంలోని తహశీల్ కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ కోసం ఏర్పాటు చేసిన ఓటరు ఫెసిలిటేషన్ సెంటర్ ను సైతం కలెక్టర్ సందర్శించారు. పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ రిజిస్ట్రేషన్, ఓటర్స్ రిజిస్ట్రేషన్ వివరాలతో కూడిన రిజిస్టర్లను పరిశీలించి, ఇప్పటివరకు పోస్టల్ బ్యాలెట్ పద్ధతిన ఎంతమంది ఓటు హక్కును వినియోగించుకున్నారనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట నగరపాలక సంస్థ కమిషనర్ మకరంద్, బోధన్ ఆర్డీఓ అంబదాస్ రాజేశ్వర్, సంబంధిత అధికారులు ఉన్నారు.

# ఎంపీఅభ్యర్థి గాలి అనిల్ కుమార్ మద్దతుగా బోర్లం లో జోరుగా ప్రచారం చేపట్టిన బి ఆర్ ఎస్ నాయకులు



**టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:**

బాన్సువాడ గ్రామీణ మండలం బోర్లం గ్రామంలో బాన్స్ వాడ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి,బాన్స్ వాడ బిఆర్ఎస్ నియోజకవర్గం ఇంచార్జ్ పోచారం భాస్కర్ రెడ్డి ఆదేశాలమేరకు జాహిరాబాద్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ కు కారు గుర్తు కు ఓటు వేసి గెలిపించాలని బోర్లం గ్రామంలో గడప గడపకు తిరుగుతూడోర్ స్టిక్కర్ లు,పార్టీ కరపత్రాలు పంచుతూ జోరుగా ప్రచారంలో బోర్లం గ్రామ బి ఆర్ యస్ నాయకులు,కార్యకర్తలు మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఆధ్వర్యంలో ఎంపీ లను గెలిపించి తెలంగాణ కు జరిగే అన్యాయలను పార్లమెంట్ లో నిలదీసే అవకాశం కలిపించాలని గ్రామ ప్రజలను,బాన్స్ వాడ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింలు, మండల రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ,బోర్లం బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు గోపన్ పల్లి సాయిలు రెడ్డి, సంగం అధ్యక్షులు పెద్ద పెట్లోళ్ల పర్వం రెడ్డిలు కోరారు.ఈ కార్యక్రమం లో బోర్లంమాజీ ఉపసర్పంచ్ మంద శ్రీనివాస్, బి ఆర్ ఎస్ గ్రామ రైతు విభాగం అధ్యక్షులు కే. విద్యాసాగర్ రెడ్డి, మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు సయ్యద్ జలీల్, బోర్లం గ్రామ నాయకులు మన్నె చిన్న సాయిలు, బి .రవీందర్ రెడ్డి, మన్నె రమేష్, మమ్మాయి కాశీరం, నల్లోళ్ల సాయిలు, ఎర్రోళ్ల బాలు,మన్నె సురేష్ట్,గోళ్ళ మోహన్, బేగరి కొత్తపల్లి సాయిలు,గొబ్బురు చింటూ, జోగోళ్ళ హన్మంత్, మోచి గంగారాం,నల్లోల భాస్కర్ ,యన్. నర్సింలు, క్రిష్ణ, తదితరులు, పాల్గొన్నారు.

# మద్దికల్ లో బీజేపీ శ్రేణుల విస్తృత ప్రచారం



**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**

జిల్లాలోని భీమారం మండలం మద్దికల్ గ్రామంలో శనివారం శక్తికేంద్రం ఇంచార్జ్ ఆకుదారి శంకర్ ఆధ్వర్యంలో పెద్దపల్లి పార్లమెంట్ బిజెపి ఎంపీ అభ్యర్థి గోమాసె శ్రీనివాస్ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి, గెలిపించాలని ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ, దేశ అభివృద్ధి, భద్రత కేవలం బిజెపి పార్టీ, ప్రధాని నరేంద్ర మోడీతోనే సాధ్యమన్నారు .ముచ్చటగా మూడోసారి నరేంద్ర మోడీ ప్రధానమంత్రి కావాలంటే ప్రతి ఒక్కరూ బీజేపీ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి, గెలిపించాల్సిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి భీమారం మండల ఇంచార్జ్ ఆలం బాపు,మండల అధ్యక్షుడు బోర్లకుంట శంకర్, ప్రధాన కార్యదర్శులు మాడెం శ్రీనివాస్,వేల్పుల రాజేష్,ఉపాధ్యక్షులు దుర్గం జనార్దన్, యువ మోర్చ అధ్యక్షుడు సెగ్గెం సందీప్,ప్రధాన కార్యదర్శి దూట వినోద్, మహిళ మోర్చ అధ్యక్షురాలు మేడి విజయ, కార్యదర్శి ఆకుదారి స్వరూప, బీజేపీ సీనియర్ నాయకులు సెగ్గెం మల్లేష్, ఎమ్మార్పీఎస్ నాయకులు ఏల్పుల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి,ఎన్డీఏ కూటమి అభ్యర్థులను ఓడించండి

## సిపిఐ ( ఎం-ఎల్ ) న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యుడు వేములపల్లి వెంకటరామయ్య

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**





మతోన్మాద ఫాసిస్టు ప్రజా వ్యతిరేక బిజెపి నరేంద్ర మోడీని ఓడించి, ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని సిపిఐ (ఎం-ఎల్ ) న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యులు వేములపల్లి వెంకటరామయ్య కార్యకర్తలకు ప్రజలకు పిలుపునిచ్చారు. పార్లమెంటు ఎన్నికల సందర్భంగా నిజామాబాద్ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య అధ్యక్షతన నిజామాబాద్ నగరంలో కోటగల్లి ఎన్ ఆర్ భవన్ లో జిల్లా విస్తృత స్థాయి (జిల్లా స్థాయి ఎన్నికల జనరల్ బాడి) సమావేశంనిర్వహించారు. వేములపల్లి వెంకట్రామయ్య ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ, నరేంద్ర మోడీ ఆర్ఎస్ఎస్ ఎజెండాను అమలు చేస్తూ, ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను విస్మరించారని ఆయన అన్నారు. కార్మిక రైతు వ్యతిరేక చట్టాలతో మరణ శాసనం విధించారని ఆయన తెలిపారు. కవులు, కళాకారుల మేధావుల గొంతులను నిర్బంధిస్తున్నారని, తప్పుడు కేసులు బనాయించి ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయన అన్నారు. దేశ సంపద కార్పోరేట్ అంబానీ ఆదానిలకు కట్టబెట్టుతూ, ప్రజల మధ్య మత వైషామ్యాలను పెంపొందించి తిరిగి అధికారం కొల్లగొట్టడానికి కుట్రలు చేస్తున్నారని ఆయన అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను బహిరంగంగా వేలం వేస్తూ, ఉద్యోగాలను కొల్లగొట్టి, శ్రమ దోపిడీకి వత్తాసు పలుకుతున్నారని ఆయన అన్నారు. రాజ్యాంగం పైన ప్రభుత్వ సెక్టార్ మీద దాడి చేస్తున్నారని, లౌకిక దేశాన్ని హిందూ దేశంగా చేయడానికి అనేక కుట్రలు పన్నుతున్నారని, నేడు పాలకులు పెట్టుబడిదారి దేశాలకు దేశ వనరులను కట్టబెడుతున్నారని ,దేశంలో శ్రమజీవులు నిరుపేదలుగా మారిపోయి, కొద్దిమంది చేతుల్లో సంపద కేంద్రీకృతమైందని ఆయన తెలిపారు. దేశం అప్పుల కొంపగా మార్చి, ప్రజల్ని ఆకలితో చంపుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఫాసిస్టు విధానాలతో ప్రజా ఉద్యమాలను అణచివేసే కుట్ర చేస్తున్నందున ప్రజా, రైతు, కార్మిక వ్యతిరేక బిజెపి మోడీ పాలనకు చరమగీతం పాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో న్యూ డెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి దాసు, జిల్లా నాయకులు వేల్పూర్ భూమయ్య, నీలం సాయి బాబా, గౌతమ్, మాట్లాడారు. ఈ కార్యక్రమంలో న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు పరుచూరి శ్రీధర్, సూర్యశివాజీ, భూమన్న, ఖజామోహిఉద్దీన్, నడుమున సాయి రెడ్డి, బండి మీద నరసయ్య, శివకుమార్, సాయినాథ్ పాల్గొన్నారు. అరుణోదయ కళాకారులు సూరి, అబ్దుల్, రంజిత్ చైతన్య గీతాలను ఆలపించారు.

# కాంగ్రెస్ లో చేరిన బిఆర్ఎస్ నాయకురాలు గోలేటి లక్ష్మి



**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**

పట్టణానికి చెందిన నేతకాని సంఘం జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు, బిఆర్ఎస్ నాయకురాలు గోలేటి లక్ష్మి శనివారం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి,కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆమెకు ఎమ్మెల్యే వెంకటస్వామి మంచిర్యాల లోని తన నివాసంలో పార్టీ కండువా కప్పి, పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఆమెతోపాటు బండ రమేష్ యాదవ్, సంఘం మల్లేష్, కనకయ్య, పోశం, విజయ, మమత, శంకరమ్మ, కృష్ణ, కనకమ్మ, దుర్గమ్మ, కళ్యాణ్, శివ, మల్లేష్ తదితర సుమారు 50 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే వివేక్ మాట్లాడుతూ, పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ ను భారీ మెజార్టీతో గెలిచేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సోత్కు సుదర్శన్, పిండి ఐలయ్య, మండల సింగిల్ విండో చైర్మన్ సాల్వాజి ప్రభాకర్ రావు, భూబత్తుల రమేష్, రాచర్ల రవికుమార్, నేరువట్ల శ్రీనివాస్, గడ్డం రజిని, జిల్లా రాజు, ఉదయ్, నల్ల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆశీర్వదించి అరవింద్ ను గెలిపించండి

## పైడి రాకేష్ రెడ్డి.
## కాంగ్రెస్ పార్టీ అబద్ధపు ప్రచార నమ్మకండి
## ధర్మపురి అరవింద్.

**టైమ్స్ ఆఫ్ వార్త -మాక్లూర్.**



మాక్లూర్ మండల కేంద్రములో బీజేపీ కార్నర్ మీటింగ్ ప్రచారం జరిగింది. ఈ సందర్భముగా ఆర్మూర్ ఎమ్మెల్లె పైడి రాకేష్ రెడ్డి మాట్లాడుతూ బీజేపీ పువ్వు గుర్తుకు ఓటు వేసి ధర్మపురి అర్వవింద్ ను నిజామాబాద్ ఎంపీ గా గెలిపించాలని, ఓటర్ మహాశయులను కోరారు.అలాగే ప్రతి ఒక హిందువు తన ధర్మం తను కాపాడుకోవాలని,ధర్మం కోసం, దేశం కోసం, బీజేపీ కి. ఓటి వేసి నరేంద్రమోడీ ప్రభుత్వాని గెలిపించాలని కోరారు. ఎంపీ అభ్యర్థి ధర్మపురి అరవింద్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ, బీజేపీ గెలిస్తే ఎస్ టి, ఎస్ సి, బీసీ, రిజర్వేషన్ తొలగిస్తుందని దుష్ప్రచారం చేస్తుందని అన్నారు. నరేద్రమోడీయున్నంత వరకు రిజర్వేషన్ తీసే ప్రసక్తేలేదని అన్నారు. భరతదేశం లో అన్నవర్గాల అర్హులైన ప్రజలకు రేషన్ బియ్యం, 5 లక్షల అష్మాన్ భారత్ పథకాన్ని దేశాప్రజలకు మోదీప్రభుత్వం అందిస్తున్నదనినన్నారు. ప్రపంచదేశాలాన్ని మోదీ వైపు చూస్తున్నాయని అన్నారు. ఓటర్ మహాశాయులు, కమలం పువ్వుకు ఓటు వేసి నన్ను మోదీ ప్రభుత్వాన్ని బలపచాలని అన్నారు. కార్యక్రమములో మండల బీజేపీ అధ్యక్షులు రామావత్ సురేష్, జిల్లా బీజేపీ కార్యదర్శి గంగోని సంతోష్, ఆర్మూర్ నియోజకవర్గం అసెంబ్లీ కన్వీనర్ గంగోని వినోద్, జనరల్ సెక్రెటి ప్రవీణ్ రెడ్డి,మండల ఇంచార్జ్ శివరాజ్, మండల ఉపాధ్యక్షులు రవి యాదవ్, జిల్లాకార్యవర్గ సభ్యులు అనిల్ కులకర్ణి,ప్రభారీ నరేందర్ రెడ్డి, ముప్పెడ గంగారెడ్డి బీర్కూర్ కిషన్ రావు,హన్మగౌడ్,నరేష్ గౌడ్, నరేష్ యాదవ్, రమణ,తదితరులు పాల్గొన్నారు.

# బాన్సువాడలో నీ గౌలిగూడలో కాంగ్రెస్ నాయకుల ప్రచారం



**టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:**

బాన్సువాడ మున్సిపల్ కేంద్రంలోని గౌలిగూడ కాలనీలో శనివారం మాజీ జడ్పిటిసి నార్ల రత్న కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయ కులు ప్రచారం నిర్వ హించారు. గడపగడపకు తిరు గుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్య క్రమాలను ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీ గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు అబ్దుల్ కలేక్,నాయకులు చంద్రశేఖర్ గౌడ్,గొల్ల వెంకన్న,గంగాధర్,పాల్గొన్నారు.

# కార్మిక సంక్షేమానికి ఐఎన్టీయూసీ ఎల్లప్పుడు ముందుంటుంది



## ఐఎన్టీయూసీ జాతీయ కార్యదర్శి జనక్ ప్రసాద్

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-**

సంఘటిత, అసంఘటిత కార్మికుల సంక్షేమానికి, వారి హక్కుల పరిరక్షణకు ఐఎన్టీయూసీ ఎల్లప్పుడు ముందుంటుందని ఐఎన్టీయూసీ జాతీయ కార్యదర్శి, కోలిండియా జెబిసిసిఐ చైర్మన్, రాష్ట్ర కనీస వేతనాల బోర్డ్ చైర్మన్ బి జనక్ ప్రసాద్ తెలిపారు. మంచిర్యాల పట్టణంలోని యూనియన్ కార్యాలయంలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు రాంశెట్టి నరేందర్ ఆధ్వర్యంలో శుక్రవారం ఐఎన్టీయూసీ 77వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యూనియన్ జాతీయ కార్యదర్శి బి జనక్ ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై, యూనియన్ పతాకాన్ని ఆవిష్కరించి, అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి పెట్టారు. ఈసందర్భంగా జనక్ ప్రసాద్ మాట్లాడుతూ, జాతీయ అధ్యక్షుడు డాక్టర్ జి సంజీవరెడ్డి నేతృత్వంలో దేశంలో మూడు కోట్ల 30 లక్షల సభ్యత్వంతో ప్రపంచంలోనే అతిపెద్ద కార్మిక సంఘంగా ఐఎన్టియుసి ఆవిర్భవించిందని తెలిపారు. రాష్ట్ర కనీస వేతనాల బోర్డ్ చైర్మన్ గా అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న కార్మిక వర్గానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా కృషి చేస్తానన్నారు.జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డ వంశీకృష్ణ ను భారీ మెజార్టీ గెలిపించాలని పిలుపునిచ్చారు. అనంతరం రాష్ట్ర కనీస వేతనాల బోర్డ్ చైర్మన్ గా నియామకమైన జనక్ ప్రసాద్ ను ఐఎన్టీయూసీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కేవీ ప్రతాప్, ఐఎన్టియుసి రాష్ట్ర నాయకులు కాంపెల్లి సమ్మయ్య, దేవి భూమయ్య, కలవేన శంకర్, జిల్లా ఉపాధ్యక్షుడు జె నర్సింగ్, జిల్లా ప్రధాన కార్యదర్శి భీం రవి, మంచిర్యాల పట్టణ అధ్యక్షుడు అబ్దుల్ రజాక్, వివిధ సంఘాల నాయకులు కుమార్, యశ్వంత్, శ్రీనివాస్, తిరుపతి, చంద్రమౌళి, చంద్రమోహన్, శంకర్, సంతోష్, రంజిత్, రాజు, సంపత్, వెంకటస్వామి పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం,
05-05-2024
5

# సంస్థాన్ నారాయణపురం బిజెపి బూతు అధ్యక్షులు ఆపై స్థాయి నాయకుల సమావేశం



థమ్స్ అప్ వార్త - సంస్థాన్ నారాయణపురం

భారతీయ జనతా పార్టీబూత్ అధ్యక్షులు బూత్ కో-ఆర్డీనేటర్లు మరియు ఆపై స్థాయి నాయకుల సమావేశం స్థానిక జైహింద్ పంక్షన్ హాల్లో మండల అధ్యక్షులు సుర్వి రాజుగౌడ్ గారి అధ్వర్యం లో నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరు వీరారెడ్డి గారు పాల్గొని మాట్లాడుతూ ఈనెల 13వ తారీఖు నాడు జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ గారిని గెలిపించడం కోసం ప్రతికార్యకర్త తమ తమ బూత్లలో పనిచేసి అత్యధిక ఓట్లను వేయించేవిధంగా కృషి చేయాలని మరోసారి ఏర్పడబోయే మోడీ గారి ప్రభుత్వంలో మన భువనగిరి పార్లమెంట్ భాజపా అభ్యర్థి భాగస్వామ్యం ఉండేవిధంగా కృషి చేయాలని రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలులో పూర్తిగా వైఫల్యం చెందింది. ఓటుకునోటుకు దొంగైనా రేవంత్ రెడ్డి మార్పిడి వీడియోలతో మోడీ గారిపైన అమిత్ షా గారి పైన దుష్ప్రచారం చెయ్యడం రిజర్వేషన్లు ఎత్తివేస్తున్నరంటూ తప్పుడు ప్రచారం చెస్తునట్టువంటి కాంగ్రెస్ నాయకులకు బుద్ది చెప్పేవిధంగా కార్యకర్తలు కృషి చెయ్యాలని కోరారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చేందాలంటే కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వంతోనే సాధ్యమని కేంద్రంలో కాంగ్రెస్ వచ్చేదిలేదు సచ్చేదిలేదు కాబట్టి తెలంగాణ రాష్ట్రంలో భాజపా అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బచ్చనబోయిన దెవేందర్ యాదవ్ %ాదీజ% మోర్చా రాష్ట్ర కార్యదర్శి జక్కలి రాజు యాదవ్ జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు భాస్కర్ నరసింహ, మండల ప్రధాన కార్యదర్శి బండమీదీ కిరణ్,కొర్ర శంకర్ చౌహాన్ ఉపాధ్యక్షులు కే.మహేందర్ రెడ్డి ,గోల్లూరి యాదగిరి కార్యదర్శి చిలుకూరు శ్రీనివాస్, జక్కర్తి భిక్షం జక్కర్తి నరసింహ బుస శ్రీను,సుర్వి వెంకటేష్, కోడూరు బీరప్ప,హాతీరామ్ నాయక్,లక్ష్మీ నారాయణ బద్దం యాదగిరి బూత్ అధ్యక్షులు మరియు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గోన్నారు.

# బి ఆర్ ఎస్ పార్టీనుండి,కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్.

మాక్లూర్ మండల కేంద్రానికి చెందిన సీనియర్ బారాస నాయకులు, కార్యకర్తలు,ఆర్మూర్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, వినయ్ రెడ్డి,నిజామాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి తాడిపత్రి(జగిత్యాల)జీవన్ రెడ్డి సమక్షాన, మణికంఠ కన్స్టేక్షన్ అధినేత, సురేందర్ రావు ఆధ్వర్యములో చేరారు. మాక్లూర్ కేంద్రానికి చెందిన బారాస సీనియర్ నాయకులు కాచర్ల(టిఆర్ఎస్)నారాయణ. మాక్లూర్ వీడిసీ అధ్యక్షులు అమ్రాద్ (కమ్మరి) నరేందర్, తడుగం మల్లయ్య,బొంకరి నారాయణ,మాక్లూర్ మాజీ విడిసి అధ్యక్షులు పట్నం పెద్ద సాయిలు మాజీ వార్డు మెంబర్లు శ్రీనివాస్,లక్ష్మన్ భూదేవి, మల్లేష్ గౌడ్,దర్గల అశోక్, నక్క రమేష్, పరచూరి రమేష్, కమ్మరి గోపాల్, అలాగే చిన్నాపూర్ గ్రామ మాజి సర్పంచ్ పుప్పాల గంగారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ గౌస్,వారి అనుచరులు, బొంకన్ పల్లి గ్రామానికి చెబిందిన మాజీ ఎంపీటీసీ గంగాధర్,సంపత్,మానిక్ బండార్ తాండ మాజీ ఎంపీటీసీ తుకారం గ్రామానికి చెందిన దాదాపు 100 మంది కార్యకర్తలు చేరారు.కార్యక్రమములో మండల కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు, రవి ప్రకాష్, బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు వెంకటేశ్వర్ రావు, ఎస్ టి సెల్ జిల్లా ఉపాధ్యక్షులు పిర్సింగ్, జిల్లా పంచాయతీ రాజ్ శాఖ అధ్యక్షులు గంగాధర్ గౌడ్. మాక్లూర్ సొసైటీ చైర్మెన్ బూరోళ్ల అశోక్ , మాజీ చైర్మెన్ దయాకర్ రావు, డైరెక్టర్ కాశినాథ్ రావు, అజర్ కిషన్ రావు, మాక్లూర్ మాజీ జెడ్పిటీసిగోపాల్ నగేష్, గోవర్ధన్,ఆరిఫ్ హలీం, జాఫర్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ని గెలిపించాలి

## మండల అధ్యక్షులు కీసర



టైమ్స్ ఆఫ్ వార్త మోతె

కోదాడ మోతె నల్ల గొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘు వీర్ రెడ్డి ని గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి అన్నారు శనివారం మండల పరిధిలోని నేరేడు వాయి గోప తండా తో పాటు పలు గ్రామాల లో ఇంటింటికీ తిరిగి ప్రచారం చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ దేశానికి మంచి రోజులు రావాలంటే కేంద్రం లో కాంగ్రెస్ పార్టీ అధికారం లో కి రావాలని కోరారు ప్రతి ఒక్కరు ఇందిరమ్మ రాజ్యం లో అభివృద్ధి పదం లోనడవాలంటే తప్పకుండా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘు వీర్ రెడ్డి ని అధిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమం లో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పులి ఈదయ్య గౌడ్ మండల మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు దారమళ్ళ నాగేంద్రమ్మ పోతయ్య వెంకన్న కాంగ్రేస్ గ్రామ శాఖ అధ్యక్షులు తుమ్మెటీ అశోక్ రెడ్డి కొచ్చర్ల సంజీవ దారమల్ల ఇసాక్ శోభన్ పుల్లయ్య నల్లు కర్ణకర్ రెడ్డి తదతరులు పాల్గొన్నారు

# బిఆర్ఎస్ నుంచి బీజేపీ లో చేరిన కార్పొరేటర్

## పార్టీ కండువాతో ఆహ్వానించిన ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా

టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



భారత రాష్ట్ర సమితి పార్టీకి చెందిన ఓ కార్పొరేటర్ భారతీయ జనతా పార్టీలో చేరారు. 34వ డివిజన్ కార్పొరేటర్ బూర్గుల కల్పన, మల్లేష్, మాజీ కార్పొరేటర్ చంద్ర భూషణ్, నాయకులు క్షైరం కొండ మురళి, గుండా సతీష్, నల్ల గంగాధర్ కు జిల్లా పార్టీ కార్యాలయంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ బిజెపి పార్టీ కండువ కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ధన్పాల్ మాట్లాడుతు, బిఆర్ఎస్ బానిస సంకెళ్లు తెంచుకొని నరేంద్రమోడీ నాయకత్వంలో వికసిస్తున్న భారతదేశం దేశం అభివృద్ధిలొ భాగస్వాములు కావాలని అన్నారు. దేశం మొత్తం రామ నామ జపం ఏవిదంగా అయితే జరుగుతుందో అదేవిధంగా ఆ బాల రాముని ప్రతిష్ట చేసిన మోడీ పేరు కూడా దేశ ప్రజలందరూ జపం చేస్తున్నారని, కేంద్రంలో మరో సారి మోడీ సర్కార్ కోసం దేశ ప్రజలందరూ రామున్ని వేడుకుంటున్నారని, కేంద్రంలో మరీ ముఖ్యంగా మన ఇందూర్ లొ ఖచ్చితంగా పార్లమెంట్ ఎన్నికల్లో కాషాయ జెండా మరో సారి ఎగరడం పక్కా అని ధీమా వ్యక్తం చేశారు. గత పదేళ్లుగా ఒక్క అవినీతి మచ్చలేని నాయకుడిగా సుపరిపాలన అందిస్తున్న మోడీ, బిజెపి కేంద్ర నాయకత్వం తీసుకొస్తున్న అనేక సంక్షేమ పథకాలు చూసి ఈ రోజు దేశం మాత్రమే కాదు ప్రపంచం మొత్తం మోడీ భారతదేశం వైపు చూస్తున్నాయని, అటువంటి పార్టీ, మోడీకి ఆకర్షితులై ఈ రోజు బిజెపి లొ చేరిన వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలొ బిజెపి జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి, ఉపాధ్యక్షుడు నాగోళ్ళ లక్ష్మీనారాయణ, జిల్లా జనరల్ సెక్రెటరీ న్యాలం రాజు, కార్పొరేటర్స్ మల్లేష్ యాదవ్, బీజేపీ అసెంబ్లీ కో కన్వీనర్ రాగి నారాయణ యాదవ్, మాదాసు స్వామి యాదవ్, మండల అధ్యక్షుడు రోషన్, అంబాదాస్, లక్ష్మణ్, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కృష్ణా రెడ్డి ని గెలిపించాలి

## బి అర్ యస్ మండల అధ్యక్షులు శీలం సైదులు



టైమ్స్ ఆఫ్ వార్త మోతె

కోదాడ మోతె నల్ల గొండ పార్ల మెంట్ బి అర్ యస్ పార్టీ అభ్యర్థి కంచర్ల కృష్ణా రెడ్డి ని గెలిపించాలని బి అర్ యస్ మండల అధ్యక్షులు శీలం సైదులు అన్నారు శనివారం మండల పరిధిలోని రాఘవాపురం ఎక్స్ రోడ్ వద్ద పార్లమెంట్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి గ గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఆరు గ్యారెంటీ లు అని మోసం చేసిన కాంగ్రెస్ ఇప్పుడు దేవుళ్ళ మీద ఒట్లు వేస్తూ మరో నాటకానికి తెరతీసిందని చెప్పారు కార్యక్రమం లో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రాఘవాపురం ఎంపీటీసీ మద్ది మధుసూదన్ రెడ్డి,కారింగుల శ్రీనివాస్,గ్రామ శాఖ అధ్యక్షులు కారింగుల సత్యనారాయణగౌడ్ భిక్యతండా గ్రామశాఖ అధ్యక్షులు సైదా నాయక్ మాజీ సర్పంచ్ కృష్ణ,బిక్షం సామప్రభాకర్ రెడ్డి రవి రాముడు రాములు రామ్ రెడ్డి భద్రయ్య,కనకయ్య,విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# బోర్లం గ్రామంలో కాంగ్రెస్ నాయకుల పార్లమెంట్ ఎన్నికల ముమ్మర ప్రచారం

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:



జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్షెట్కార్కి మద్దతుగా బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం బాన్సువాడ మండలం బోర్లం గ్రామంలో ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది. మన జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి సురేష్ కుమార్ షట్కార్ నీ కాంగ్రెస్ పార్టీ చేతుగుర్తుకు ఓటు వేసి భారీ ఎత్తున పెద్ద మెజారిటీతో గెలిపించాలని ఇంటింటికి తిరిగి ఓటరు మహాశయులను, ప్రజలనుఅభ్యర్థించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జనార్ధన్ రెడ్డి ,ఎంపీటీసీ శ్రావణి దేవేందర్ రెడ్డి, సునుగురు పెద్ద బసవయ్య, మద్దెల్చర్ గంగారం, ఎక్స్ సదర్స్ మహబూబ్ హైమద్, బేగరి సాయిలు, కేశపల్లి గంగారం, కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, తదితరులు, పాల్గొనడం జరిగింది.

# మనుమల్ల పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడబీ



మనుమళ్ళు రిషిక్ రెడ్డి, రిషాంక్ రెడ్డి (బాన్సువాడ నియోజకవర్గ బారాస పార్టీ ఇంచార్జి, మాజీ డిసిసి బి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి- సోని రెడ్డి దంపతుల కుమారులు) ల 12వ పుట్టినరోజు సందర్భంగా నివాసంలో శనివారం జరిగిన కేక్ కటింగ్ లో కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన మాజీ శాసన సభాపతి, మాజీ మంత్రి, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి-పుష్ప దంపతులు. ఈ కార్యక్రమంలో పోచారం కుటుంబ సభ్యులు, ఆత్మీయులు, శ్రేయోభిలాషులు, తదితరులు, పాల్గొన్నారు.

# ఆపరేషన్ కోసం ఆర్థిక సాయం అందజేత



టైమ్స్ ఆఫ్ వార్త-భిక్కనూర్

గుండె ఆపరేషన్ కోసం కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి శనివారం రామేశ్వరం పల్లి గ్రామానికి చెందిన. కడారి సుజాత శ్రీకాంత్ ల కూతురుకు సంబంధించిన గుండె వ్యాధి చికిత్స నిమిత్తం పదివేల రూపాయలు నగదు ను అందజేశారు. ఈ యొక్క సహాయాన్ని అందజేసిన ఆయనను గ్రామస్తులు అభినందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఏనుగు శ్రీనివాసరెడ్డి, వీడీసీ అధ్యక్షుడు మద్ది సూర్యకాంత్ రెడ్డి, పనా స రాజు, వినోద్ గౌడ్, మనోహర్, తక్కల్ల బాపురెడ్డి, కొండల్ రెడ్డి, రవి ,అనిల్ ,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మతాలు వేరైనా అందరు మనుషులే....

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

రక్తనికి తేడా చేయని దేవుడు గొప్పన లేక, ఓట్ల కోసం మనుషులను కొట్టుకునేలా చేసే నాయకుల గొప్ప....?రేకాడేదాకా పొట్టడని పరిస్థితి లో మనిషి ద్వేషించడానికి సమయం లేదు ఓ రాజకీయ నాయక.మిడిల్ క్లాస్ వ్యక్తికి కుటుంబాలను పోషించడమే ఎంతో కష్టం గా ఉన్న ఈ రోజుల్లో నాయకులు మత పరమైన రాజకీయాలతో మనల్ని ఆడుకుంటున్నారు, వాళ్ళ కుర్చీల కోసమే మనల్ని బలి చేస్తున్నారు.నాయకుడంటే ప్రజల కు మేలు చేసే వాడైయిండాలి మీరేంటి సారు ఒక జీవి తో మరో జీవిని అంతం చేయాలంటారు.భారత దేశం స్వాతంత్ర

# గౌలిగూడలో ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

బాన్సువాడ పట్టణంలోని గౌలిగూడ కాలనీలో ఎంపీ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ కు మద్దతుగా శనివారం మాజీ స్పీకర్, ఎమ్మెల్యే, పోచారం శ్రీనివాస్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బి ఆర్ఎస్ ప్రభుత్వంలోని పేద ప్రజలకు సంక్షేమ పథకాలు సక్రమంగా అందాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ జంగం గంగాధర్, బాన్సువాడ ఏఎంసీ మాజీ చైర్మన్ గురు వినయ్ కుమార్, తోపాటు గౌలిగూడ కాలనీవాసులు, బారాస నాయకులు, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

# బుడిమి గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు బిజెపి నాయకుల ఎన్నికల ప్రచారం



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

బాన్సువాడ రూరల్ బుడిమి గ్రామంలో శనివారం ఉపాధి హామీ కూలీలతో జహీరాబాద్ బిజెపి ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్ మద్దతుగా ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ గార్గే , తోపాటు బిజెపి బుడిమి బూతు అధ్యక్షుడు నర్వ సాయిలు ,అర్సపల్లి సాయి రెడ్డి, ముత్యాల సాయి బాబా , చీకట్ల రాజు, జీవన్ , బిజెపి నాయకులు, తదితరులు, పాల్గొన్నారు..

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం,
05-05-2024


# నేటి పరిస్థితులలో ముస్లిం మైనార్టీల సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యం

**రఫీయొద్దీన్ ఘోరి**

**టిపిసిసి రాష్ట్ర మైనార్టీ వి భాగం కార్యదర్శి**

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి



భారతదేశంలో నెలకొని ఉన్న పరిస్థితుల దృష్ట్యా ముస్లిం మైనార్టీల సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్య మవుతుందని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర మైనార్టీ విభాగం ప్రధాన కార్యదర్శి రఫీయుద్దీన్ ఘోరి అన్నారు. వ్యూహాత్మకంగా భారతీయ జనతా పార్టీ అప్ కి బార్ చార్ సౌ పార్ భరోసా తో ఎన్నికల్లో పోతుందని, ఒకవేళ ఆ పార్టీకి పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజార్టీ వస్తే ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాలను అమలుపచ్చి భారత రాజ్యాంగాన్ని సమూలంగా మార్చి, మైనార్టీ రిజర్వేషన్లను రద్దు చేయాలని కుయుక్తులు పన్నుతుందని అందుకుగాను దేశవ్యాప్తంగా ప్రతి ముస్లిం మైనార్టీలు జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో లౌకికవాద పరిరక్షణ రాజకీయ పార్టీ అయినా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించాలని టీపీసీసీ మైనారిటీ విభాగం రాష్ట్ర కార్యదర్శి రఫీయొద్దీన్ ఘోరి అన్నారు. శనివారం భువనగిరి పట్టణ కేంద్రం లోని దీప్తి హెూటల్ లో జరిగిన భువనగిరి పార్లమెంట్ స్థాయి 7 నియోజక ముస్లిం మైనార్టీల ఆత్మీయ సమ్మెళ్ళం లో హాజరై ప్రసంగించారు. గతంలో డాక్టర్ వై ఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం ముస్లిం మైనార్టీల విద్యా,వైద్య,ఉద్యోగ అవకాశాలను మెరుగుపరిచేందుకు ఆయన 4%రిజర్వేషన్ కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో ఎందరో పేద ముస్లిం వర్గాలు డాక్టర్లు, ఇంజనీయర్లు అయ్యారని గుర్తు చేసారు. కెసిఆర్ ప్రభుత్వ హాయంలో ముస్లింలకు 12 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చి తొమ్మిదేళ్లు గడిచిన మైనార్టీలకు ఇచ్చిన హామీని నెరవేర్చలేదని అదేవిధంగా కాంగ్రెస్ బీజేపీ సైతం ముస్లిం మైనార్టీలకు తీవ్ర అన్యాయం చేస్తు దేశంలో 370 ఆర్టికల్,సీ ఏ ఏ,ఎన్ ఆర్ సి కోడ్ లు అమలు చేస్తూ రాజ్యాంగం రద్దు చేయాలనే కుట్ర చేస్తూ చేస్తుందని విమర్శించారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీతో పాటు ఇండియా అలయన్స్ భాగస్వామ్య పార్టీల అభ్యర్థులను కాంగ్రెస్ పార్టీ గెలిపించుకోవాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని ఆయన వివరించారు. .రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డికి ముస్లిం మైనార్టీలు అండగా నిలిచి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

**ఆకట్టుకొని ముస్లిం మైనార్టీ ఆత్మీయ సమ్మేళనం.**

పార్లమెంటు ఎన్నికలకు మరో తొమ్మిది రోజులు ఉన్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయ అవకాశాలు మెరుగుపరిచేందుకు అభ్యర్థి చాముల భువనగిరి పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాలలో కలిగి ఉన్న మైనార్టీ నియోజకవర్గ స్థాయి, మండల స్థాయి, గ్రామస్థాయి,ముఖ్య నాయకులతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి పరిచయ వేదికను ఏర్పాటు చేశారు. ఈ బాధ్యతలను జనగాం చెందిన మైనార్టీ నాయకుడికి అప్పచెప్పారు. జరగబోయే ఎన్నికల్లో మైనార్టీల ప్రాముఖ్యత, భారత దేశంలో నెలకొని ఉన్న మత ఛాందసవాద రాజకీయాలను వివరించి 10 సంవత్సరాల లౌకిక పార్టీ అయినా కాంగ్రెస్ పార్టీని గెలిపించాల్సిన ఆవశ్యకత వివరించి అభ్యర్థి యొక్క రాజకీయ అనుభవం మైనార్టీల పట్ల ఆయనకున్న సోదర భావం ప్రేమ ను కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నేతలు నాయకులు చామల కిరణ్ కుమార్ రెడ్డికి పరిచయం చేయాల్సి ఉంటుంది. ఎంపీ అభ్యర్థికి ముస్లిం మైనార్టీల పట్ల అతనిలో ఉన్న కార్య దక్షతను వివరించాల్సి ఉంటుంది. ఇతర ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు వారికి ఇచ్చిన రెండు నిమిషాల పరిధిలో చామల కిరణ్ కుమార్ రెడ్డి కార్యదర్శి దక్షితను ఏ ఒక్కరు ప్రసంగించిన దాఖలు లేవు. అందులో ఏడు నియోజకవర్గాల నుండి కేవలం 60 మంది మైనార్టీ నాయకులు ఈ సమ్మేళనంలో పాల్గొనడం గోరమని అభిప్రాయపడుతున్నారు. ఉదయము సమావేశమని దీప్తి హెూటల్ కి చేరుకున్న మైనార్టీ నాయకులకు సాయంత్రం 4: 50 నిమిషాలకు భోజనాలు పెట్టడం విశేషం. తదనంతరం మైనార్టీ సమస్యలు అడిగి తెలుసుకోవాల్సిన మైనారిటీ అగ్ర నాయకులు ఆయా ప్రాంతాల నుండి వచ్చిన మైనార్టీ కార్యకర్తలతో ఫోటోలు దిగేందుకు పోటి పడటం విశేషం.

# పార్లమెంట్ ఎన్నికల ప్రచారం లో భాగంగా గట్టుప్పల్ మండల కేంద్రంలో



టైమ్స్ ఆఫ్ వార్త - గట్టుపల్

మునుగోడు శాసన సభ్యులు మరియు భువనగిరి పార్లమెంట్ ఇంచార్జి శ్రీ. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారి ఆదేశానుసారం, 187 బూత్ ఈరోజు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గారి గెలుపు కొరకై గడపగడపకు ప్రచారం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో 187 భూత్ ఇంచార్జ్ మోదుగు నాగిరెడ్డి.ఆంజనేయులు. బాల్ రెడ్డి. చెరుపెల్లి ఆంజనేయులు. మహమ్మద్ అబ్బాస్. నయీమ్. యాదయ్య తదితరులు పాల్గొన్నారు

# శేరిలింగంపల్లి నియోజకవర్గ అల్విన్ కాలనీ డివిజన్ నుంచి కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

ప్రజల ఆశీర్వాదం ఈసారి బలంగా ఉందని,శేరిలింగంపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ తిరుగులేని మెజార్టీ సాధిస్తుందని అన్నారు,ఎంపీ గెలుస్తే మరింత అభివృద్ధి చేసుకొనే అవకాశం ఉందని అన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో సిటీకి అనుకోని ఉన్న శేరిలింగంపల్లి అభివృద్ధికి నోచుకోలేదని విమర్శించారు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటామని,ప్రభుత్వం నుంచి భారీగా నిధులు తీసుకువచ్చి నియోజకవర్గంలోని అన్ని డివిజన్లను అభివృద్ధి చేస్తామని అన్నారు,అందుకు కార్యకర్తలు సిపాయిల్లా పనిచేలాని కోరారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని మిత్ర హిల్స్ నాయకులు సయ్యద్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులకు మున్న,రఫీ,మొహమ్మద్ షఫీ,గౌస్, సత్తార్,ఇర్ఫాన్,మొహామీద్ ఖాదీమ్,షేబినా,ఎండి గౌస్,ఎండి ఖాజా,సయ్యద్ అలీ,ఎస్.కె యాకుబ్,సయ్యద్ కాలీమ్,యాసిన్,ఫిరోజ్ కి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్.. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రదీప్,అరుణ యాదవ్,మున్న,రఫిక్ తదితరులు పాల్గొన్నారు.

# అమీన్పూర్లో పర్యటించిన ఎమ్మెల్యే జిఎంఆర్ ..



టైమ్స్ఆఫ్ వార్త-పటాన్ చేరు ప్రతినిధి

ఆయా కాలనీల సంక్షేమ సంఘం ప్రతినిధులతో సమావేశం అమీన్పూర్ మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకొని వెళ్తున్న బిఆర్ఎస్ పార్టీని పార్లమెంట్ ఎన్నికల్లో ఆదరించి రికార్డు మెజార్టీ అందించాలని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని వేదిరి టౌన్షిప్, హెచ్ఎంటి కాలనీ, పి జె ఆర్ ఎంక్లేవ్, సాయి అంబిక కాలనీ, శ్రీ వాణీ నగర్, జన్మభూమి ఫేజ్ 2 తదితర కాలనీలలో పర్యటించి ఆయా సంక్షేమ సంఘాల ప్రతినిధులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో గత పది సంవత్సరాలలో పటాన్చెరు నియోజకవర్గాన్ని 9000 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. అమీన్పూర్ మేజర్ గ్రామపంచాయతీని మున్సిపాలిటీగా అప్గ్రేడ్ చేయడంతో పాటు మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపమని తెలిపారు. మున్సిపల్ వ్యాప్తంగా 110 కోట్ల రూపాయలతో ఐదు రిజర్వాయర్లు నిర్మించి ఇంటింటికి మంచినీటి అందించడం జరిగిందని తెలిపారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ప్రతి కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించడంతోపాటు వివిధ సంక్షేమ పథకాల ద్వారా ప్రతి ఒక్కరి ఆర్థిక స్వావలంబనకు సంపూర్ణ సహకారం అందించామని తెలిపారు. అమలుకు సాధ్యం కాని హామీలు అందించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నేడు వాటి అమలులో నిర్లక్ష్యం ఎందుకు చూపుతోందని ప్రశ్నించారు. ఎన్నికల్లో ఓటు వేయాలని అడిగే కాంగ్రెస్ నాయకులను ఆరు గ్యారెంటీల హామీల అమలుపై నిలదీయాలని కోరారు. ఈ సమావేశాల్లో మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, కౌన్సిలర్లు కృష్ణ, చంద్రకళ గోపాల్, కల్పన ఉపేందర్ రెడ్డి, బిజిలి రాజు, మహదేవ్ రెడ్డి, రాజేశ్వరి, కో ఆప్షన్ సభ్యులు తలారి రాములు, సీనియర్ నాయకులు చంద్ర శేఖర్, కొల్లూరు యాదగిరి, ఆంజనేయులు, చౌటకూరి మహిపాల్ రెడ్డి, జ్ఞానేశ్వర్, బి ఆర్ ఎస్ యువ నాయకులు తుమ్మల రుశ్వంత్ రెడ్డి, కార్యకర్తలు, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండేది పత్రికలే... బండి రమేష్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి




ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండేది పత్రికలేనని మల్కాజ్గిరి పార్లమెంటు నియోజక వర్గం కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత, అన్నారు సియాసత్ ఉర్దూ పేపర్ 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మూసాపేట రాయల్ ఫంక్షన్ హాల్‌లో అభినందన సభ ఏర్పాటు చేశారు ఈ సమావేశంలో సునీత ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సమావేశంలో పాల్గొన్న కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు రావడం అవినీతిని వెలికితీయడంలో పత్రికలు ప్రసారమాధ్యమాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఒక పత్రిక 75 సంవత్సరాలు మనుగడ సాగించడం గొప్ప విషయం అభినందనీయం అన్నారు. పత్రిక నడపాలంటే ఎంతో వ్యయ ప్రయాసలు ఖర్చుతో కూడుకున్న వ్యవహారం అన్నారు. దేశం కోసం ప్రాణాలు ధార పోసింది దేశానికి దశ దిశ చూపింది కాంగ్రెస్ పార్టీ మాత్రమే అన్నారు గత పది సంవత్సరాలుగా బిజెపి హయాం లో దేశ ప్రజలకు వరిగింది ఏమీ లేదన్నారు. జీఎస్టీ పేరుతో దేశ ప్రజలపై మోయలేని భారాన్ని మోపిందన్నారు ఒకసారి కాంగ్రెస్ కు అవకాశం ఇస్తే అభివృద్ధికి అవకాశం ఇచ్చినట్లు అవుతుందన్నారు. కార్యక్రమంలో సియాసత్ పేపర్ ఎండి అమీర్ అలీ ఖాన్, టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం, ఓబీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి వేణు, నియోజకవర్గ కోఆర్డినేటర్ వినయ్ రెడ్డి తదితరులు మాట్లాడారు...

# సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో బ్లాస్టింగ్ మార్గదర్శకాలపై సమన్వయ సమావేశం



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్ మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ సీపీ డీ జోయల్ డేవిస్, ఐపీఎస్., జోనల్ డీసీపీలు ఏసీపీలు, ఎక్స్ ప్లోజివ్ డిపార్ట్మెంట్, ఫైర్ డిపార్ట్మెంట్, క్రెడై ప్రతినిధులు, బ్లాస్టింగ్ నిర్వాహకులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. బ్లాస్టింగ్ నిర్వాహకులు తప్పనిసరిగా లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. లైసెన్స్ లేకుండా ఎవరూ బ్లాస్టింగ్ చేయవద్దన్నారు. అన్ని నిబంధనలు పాటించాలన్నారు. వారికి ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ సమన్వయ సమావేశంలో శంషాబాద్ డిసిపి నారాయణరెడ్డి, ఐపీఎస్., బాలానగర్ డిసిపి శ్రీనివాసరావు, ఐపిఎస్., రాజేంద్రనగర్ డిసిపి శ్రీనివాస్ ఐపిఎస్., ఎడీసీపీలు ఏసీపీలు, ఎక్స్ ప్లాజివ్ డిపార్ట్మెంట్, ఫైర్ సేఫ్టీ డిపార్ట్మెంట్, క్రెడై ప్రతినిధులు, ఇన్స్పెక్టర్లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# పీఎం నరేంద్రమోడీ బహిరంగసభను విజయవంతం చేయాలి



**వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి అరూరి రమేష్**


టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా:

వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలోని పార్టీ కార్యాలయంలో బిజెపి వర్ధన్నపేట మండల అధ్యక్షులు రాయపురపు కుమారస్వామి అధ్యక్షతన నిర్వహించిన బూత్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి మాజీ శాసనసభ్యులు ఆరూరి రమేష్ ముఖ్యఅతిథిగా పాల్గొనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మే 8తేదీన ప్రధాని నరేంద్ర మోడీ హాజరుకానున్న భారీ బహిరంగ సభకు వర్ధన్నపేట మండలం నుండి కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ ఎన్నికలు గెలవడానికి అన్ని రకాలుగా సానుకూల వాతావరణం ఉందని, ఏ మారుమూల గ్రామానికి వెళ్లిన మోదీ... మోదీ... అనే పేరు మారు మ్రోగుతుందని, సామాన్య ప్రజలు సైతం కరోనా సమయంలో ప్రధాని మోదీ అందించిన సేవలను కొనియాడుతున్నారని తెలియజేశారు. దేశంలో మోడీ అనుకూల పవనాలు వీస్తున్నాయని, ముచ్చటగా మూడవసారి మోడీ ప్రధాని కావడం నిర్ధారణ అయిపోయిందని, మన వంతు బాధ్యతగా తన అమ్ముల పొదలోకి నన్ను ఒక బాణంలా పంపే బాధ్యత మీదేనని కార్యకర్తలకు సూచన చేశారు. తన ప్రభుత్వంలోని పార్లమెంటు సభ్యులలో వరంగల్ నుండి రెండు మార్లు టిఆర్ఎస్ అభ్యర్థి ఉన్నప్పటికీ పార్టీలకతీతంగా వరంగల్ నగరానికి మనం ఊహించని స్థాయిలో నిధులను అందించి, వరంగల్ అభివృద్ధికి పాటుపడ్డారని, అలాంటిది తన ప్రతి నిధిగా నన్ను ఇక్కడి నుండి పంపిస్తే మనం ఊహించని ఎన్నో రకాల నిధులను మన వరంగల్ ప్రాంతానికి అందించే అవకాశం ఉంటుందన్నారు. కావున ప్రతి కార్యకర్త అంకిత భావంతో పనిచేసి ఎన్నికల్లో గెలవాలని వారన్నారు. ఈ సమావేశంలో వీరితోపాటు వర్ధన్నపేట ఇన్చార్జి కమిటీలు జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గజ్జల శ్రీరాములు, జిల్లా ఉపాధ్యక్షులు సిద్ధం నరేష్, నాంపల్లి యాకయ్య, జిల్లా కోశాధికారి వన్నాల వెంకటరమణ, ఇతర జిల్లా రాష్ట్ర ముఖ్య నాయకులు, భూత్ స్థాయి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటి ప్రచారం లో హస్తం జోరు..

**చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి భారీ మెజారిటీ తో గెలిపించాలి : వెంకటేష్ గౌడ్**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి ని వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో ఆల్విన్ కాలనీ డివిజన్ తరపున అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించుకోవడానికి ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఎల్లమ్మబండ పరిధిలోని కమలమ్మ నగర్ కాలనీలో పాదయాత్ర చేస్తూ ఇంటింటికి వెళ్లి కాలనీ వాసులను ఆప్యాయంగా పలకరిస్తూ హస్తం గుర్తుకే ఓటు వేయాలని ప్రచారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కరపత్రాలు పంచుతూ చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్.జి రంజిత్ రెడ్డి కి మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అనుబంధ బస్తి కమిటీ సభ్యులు, పార్టీ శ్రేణులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (05-05-24)ff_times of varha main (13-2).qxd 5/5/2024 6:54 AM Page 7





## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మార్నేని

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా:



వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామానికి చెందిన ఊట్ల సమ్మిరెడ్డి అనారోగ్యంతో శనివారం మరణించగా, ఉమ్మడి వరంగల్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు చైర్మన్ మార్నేని రవీందర్ రావు సమ్మిరెడ్డి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ప్రభాకర్ గౌడ్, బుర్ర రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు

## ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు నిత్యం అప్రమత్తంగా ఉండాలి

### కేంద్ర ఎన్నికల వ్యయ పరిశీలకులు ధీరజ్ సింగా

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా:



ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు నిత్యం అప్రమత్తంగా ఉండాలని కేంద్ర ఎన్నికల వ్యయ పరిశీలకులు ధీరజ్ సింగా అన్నారు. బుధవారం ఆయన వర్ధన్నపేట నియోజకవర్గంలోని డి.సి. తండా చెక్ పోస్టును అస్మికంగా సందర్శించి, బృందాలు ఫ్లైయింగ్ స్క్వాడ్ నిర్వర్తిస్తున్న విధులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ని ఖచ్చితంగా అమలు చేయాలన్నారు. ప్రలోభాలకు గురి చేసే చర్యలను నిరోధించుటకు గట్టి నిఘా పెట్టాలని అన్నారు. స్టాటిక్ సర్వలేన్స్, ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు నిష్పక్షపాతంగా, పారదర్శకంగా, నిబద్ధతతో ఎన్నికల విధులను నిర్వహించాలన్నారు. ఎన్నికల సంఘం నిబంధనలను పక్కాగా పాటించాలన్నారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని, డబ్బు, మద్యం ఇతర వస్తువుల పంపిణీపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్తు సీఈఓ రామిరెడ్డి, ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి అజిత్ రెడ్డి, లైజన్ ఆఫీసర్ నయిమ్, వర్ధన్నపేట సిఐ సూర్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ, బీఆర్ఎస్‌లకు డిపాజిట్లు దక్కవు

### కడియం కావ్య గెలుపును ఎవరు ఆపలేరు

### వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ అధికార ప్రతినిధి బర్ల సహదేవ్



టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా:

వర్ధన్నపేట శాసనసభ్యులు కే.ఆర్. నాగరాజు ఆదేశాల మేరకు శనివారం వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం చెన్నారం గ్రామంలో వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్య గెలుపు కొరకు కాంగ్రెస్ శ్రేణులు ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట నియోజకవర్గ అధికార ప్రతినిధి బర్ల సహాదేవ్ న్యాయవాది మాట్లాడుతూ...కేంద్రంలో బీజేపీ 10 సంవత్సరాలు అధికారంలో ఉండి దేశ సామాన్య ప్రజలకు ఒరగపెట్టిందేమిలేదన్నారు. గతంలో మోడీ వాగ్దానాలు చేసిన నల్లధానం ఎక్కడ....? ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు ఎక్కడ....? 2022 వరకు దేశంలో ఉన్న పేదలకు ఇస్తనన్న ఇండ్లు ఎక్కడ ఇచ్చావు...? రాజ్యాంగ సంస్థలను కీలు బొమ్మల్లా ఆడిస్తూ ఈడీ, సిబిఐ, ఐటీ, ఈసిలను నిర్వీర్యం చేస్తున్నావు. మూడవ సారి గెలిచి రాజ్యాంగాన్ని మార్చేస్తా అంటున్నావు...? ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓబీసీ, మైనారిటీలకు ఉన్న రిజర్వేషన్లను తీసేస్తా అంటున్నావు...? మరి ఎందుకు ఈ బీజేపీ పార్టీకి ఓటు వేయాలని ప్రశ్నించారు. నేడు దేశంలో చదువుకున్న యువత ఉపాధి లేక రోడ్డున పడ్డారన్నారు. దళితులకు రక్షణ లేదు. మహిళలలకు రక్షణ లేదు. విద్య వ్యవస్థను భ్రష్టు పట్టించావని విమర్శించారు. ఎన్నికలు గుర్తు రాగానే హిందూ, ముస్లింల మధ్య గొడవలు. ఆర్ఎస్ఎస్, బిజెపిల వల్ల ఈ దేశం అన్ని రంగాల్లో వెనకపడిపోయిందన్నారు. రంగు మార్చిన బీజేపీ అభ్యర్థి రమేష్ భూ బాకాసురుడు. ఆరూరి రమేష్ నువ్వు చేసిన భూ దందాలు, అవినీతి ఇంకా నియోజకవర్గ ప్రజలు మరువలేదు. ఈ ఎన్నికల్లో నీకు డిపాజిట్ కూడా రాదని తీవ్రవిమర్శలు చేశారు. ఇక బీఆర్ఎస్ పార్టీ ఫోన్ ట్యాపింగ్, లిక్కర్ దందా, కాళేశ్వరం మెడిగడ్డ బ్యారేజ్ కుంగిపాటు, పేపర్ లికేజీలు, దళితబంధు కమిషన్లు, భూ దందాలు, ధరణి అక్రమాలు ఇలా ఎక్కడ చూసిన అవినీతి, ఆరోపణలే ఉన్నాయన్నారు. ఇవన్నీ ఈ తెలంగాణ సమాజం మరువలేదు. నీకు ఓటు ఎందుకు వేయాలి... అంతిమంగా వరంగల్ పార్లమెంట్ లొ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్యదే విజయమని జోస్యం చెప్పారు. ఆరూరి రమేష్ కు డిపాజిట్ కూడా రాదు. బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు తలకిందులైన కడియం కావ్య గెలుపును ఆపలేరన్నారు. ఈ కార్యక్రమంలొ మండల యూత్ అధ్యక్షులు బర్ల సతీష్, గ్రామ పార్టీ అధ్యక్షులు కల్లెపు రాజు, గ్రామ యూత్ అధ్యక్షులు దొమ్మటి రాజు, మాజీ సర్పంచ్ సిందాం లక్ష్మీనారాయణ, గ్రామ సినియర్ నాయకులు పెండ్యాల బిక్షపతి, పెండ్యాల ఓదెలు, ఇలాసాగరం రాజాలు, ఇలాసాగరం సారంగపాణి, మల్లయ్య, కలకోటి దేవేందర్, కట్ట బిక్షపతి, కట్ట సుధాకర్, లింగచారి, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందలో జోరుగా బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం





టైమ్స్ఆఫ్ వార్త - వరంగల్ జిల్లా:

వరంగల్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఉద్యమకారుడు మారేపల్లి సుదీర్ కుమార్ గెలుపే లక్ష్యంగా బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు జోరుగా ప్రచారంను చేపట్టారు. శనివారం వర్ధన్నపేట మండలం ఇల్లందలో జడ్పిటీసి మార్గం భిక్షపతి, ఎంపీటీసీలు గొడిశాల శ్రీనివాస్, పిట్టల జ్యోతి రమేష్, మండల అధ్యక్షుడు తూల్ల కుమారస్వామి, గ్రామ పార్టీ అధ్యక్షులు అంబటి ఎల్లస్వామి ఆద్వర్యంలో ఇంటింటి ప్రచారంను సాగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... అమలు కాని హామీలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, నాయకుల మాటలకు మరొక్కసారి మోసపోవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఉద్యమ నాయకుడు సుదీర్ కుమార్ కు ఓటువేసి, ఆయన గెలుపును కేసీఆర్ కు కానుకగా ఇద్దామని తెలిపారు. విద్యావంతుడు ఐన సుదీర్ కుమార్ తన గళాన్ని పార్లమెంట్ లో వినిపించి, వరంగల్ అభివృద్ధికి పాత్రుడౌతాడని అన్నారు. ఈ ప్రచారంలో ఏ గ్రామంలో చూసినా బీఆర్ఎస్ పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారని, తమ ఓటును కారు గుర్తుకే వేస్తామని ప్రజలు హామీ ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొచ్చు జ్యోతి యాదగిరి, దేవస్థాన కమిటీ చైర్మన్ వేణుగోపాల్ రావు, మాజీ సర్పంచ్ పెంచాల కుమారస్వామి, మాజీ ఎంపీటీసీ సోడెం నాగయ్య, యాకాంబరం, అరవింద్, నాగరాజు, పిట్టల రాజు, కుమారస్వామి, బాబు, భిక్షపతి, కావటి రాజు, అమరవాది రాజు, సమ్మెట శివుడు, ఐత బాబు, తూల్ల శ్రీకాంత్, సాయిలు, పర్కాల యాదగిరి, ఎల్లయ్య, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో అంకితభావం క్రమశిక్షణకు మరో పేరు సేవాదళ్

### పార్టీకి మార్గదర్శకత్వం చేసేదే సేవాదళ్

### భువనగిరి పార్లమెంట్ సేవాదళ్ ఇంచార్జ్ మహమ్మద్ వాజిద్

టైమ్స్ఆఫ్ వార్త - యాదాద్రి

కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ నుండి క్రమశిక్షణతో పార్టీ అభివృద్ధి పరిచేందుకు సేవాదళ్ చేస్తున్న కృషి హర్షనీయమని భువనగిరి పార్లమెంటు విభాగం ఇంచార్జ్ సేవాదళ్ అధ్యక్షులు ఎండి వాజిద్ అన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి గెలుపు కొరకు కాంగ్రెస్ రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్, భువనగిరి పార్లమెంట్ విభాగం ఇంచార్జ్ ఎండి వాజిదు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా భువనగిరి పార్లమెంట్ ఇంచార్జ్ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారి చేతుల మీదుగా నియామక పత్రాన్ని రిలీజ్ చేసినారు. జరగబోవు పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం గ్రామాలతో పాటు పట్టణాలలో శాయాశక్తుల కష్టపడి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి వోట్లు పడేలా క్రిస్టియాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన 6 గ్యారెంటీలో ఐదు అమలు చేసిన విషయం తో పాటు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సబ్సిడీపై గ్యాస్ సిలిండర్ 500 లకు, రైతన్నలకు రుణమాఫీ ఆగస్టు 15 కల్లా మంజూరు జరుగుతున్న విషయాన్ని ప్రజలకు వివరించి చెప్పాలని కాంగ్రెస్ పార్టీ క్రియాశీల రాజకీయ నాయకులతో ఆయన కోరారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి తీరుతుందని తెలిపారు. దేశ ప్రధానిగా ప్రధాని రాహుల్ గాంధీ ని చూడాలంటే భువనగిరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని తప్పక గెలిపించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర జనరల్ సెక్రెటరీ. రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి పిట్టల బాలరాజు జిల్లా అధ్యక్షులు సామల రవీందర్ బ్లాక్ అధ్యక్షులు నరసింహ యాదవ్ ఉపేందర్ సోమ రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పట్నం సునీత రెడ్డి లక్ష ఓట్లకు పైగా మెజారిటీతో గెలవడం తథ్యం..

### కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని మల్కాజ్గిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి : బండి రమేష్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్పల్లి నియోజకవర్గం 121వ డివిజన్ కు సంబంధించిన కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని మల్కాజ్గిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్రెడ్డి చేతుల మీదుగా శనివారం సాయంత్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా కూకట్పల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ బండి రమేష్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఏ బస్తీకి వెళ్లిన ప్రజలు కాంగ్రెస్ పార్టీపై చూపిస్తున్న అభిమానం ఆదరణ వెలకట్టలేనిదని పేర్కొన్నారు. ప్రస్తుత తీరు చూస్తుంటే కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత రెడ్డి లక్ష ఓట్లకు పైగా మెజారిటీతో గెలవడం తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం ఎంపీ అభ్యర్థి సునీతా రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో మహిళలు అడుగడుగునా హారతులు పడుతున్నారని కొని ఆడారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా సి ఎం రేవంత్ రెడ్డి 6 గ్యారెంటీలను అమలుపరుస్తున్న తీరుకు ముగ్దులైన ప్రజలు తిరిగి కాంగ్రెస్కు ఓటు వేయడానికి సిద్ధంగా ఉండడం గమనించానని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటానని ప్రజలకు సేవ చేయడానికి కారు రాజకీయాలలోకి వచ్చానని వివరించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి శ్రీరంగం సత్యం, వినయ్ రెడ్డి, గొట్టుముక్కల వెంకటేశ్వర రావు (జి వి ఆర్), శేరి సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## బీర్కూర్, నసూర్లబాద్, వర్ని, మండల కేంద్రాలలో కాంగ్రెస్ నాయకుల ముమ్మర ప్రచారం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గం బీర్కూర్ నసూర్లాబాద్ వర్ని మండల కేంద్రాలతో పాటు పలు గ్రామాలలో శనివారం కాంగ్రెస్ పార్టీ జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి సురేష్ షట్కర్, బాన్సువాడ నియోజకవర్గం ఇంచార్జ్ ,మాజీ ఎమ్మెల్యే, ఏనుగు రవీందర్ రెడ్డి తో పాటు స్థానిక కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తల తో కలిసి ఎన్నికల ప్రచారం ముమ్మరం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా, ప్రతి ఒక్క కార్యకర్త, ఒక సైనికుడుగా పనిచేసి, విజయవంతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ పకడ్బందీ గా అమలు చేస్తున్న 6 గ్యారంటీ పథకాలను వివరిస్తూ రాబోయే రోజుల్లో ప్రజా రంజక పరిపాలన అందిస్తామని భరోసా కల్పిస్తూ ప్రచారం చేయాలని కోరారు. మే 13న ఉదయం ఏడు గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహించే పోలింగ్లో ప్రజలందరి భాగస్వాములు చేసి ఓటు హక్కు కూడా వినియోగించుకునేలా ప్రతి ఒక్కరు కృషి చేసి ఈవీఎం లో మొదటి గుర్తులో ఉన్న హస్తము గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించి ఏఐసీసీ అధినేత్రి సోనియా గాంధీకి బహుమతిగా పంపే విధంగా ప్రతి ఒక్క కార్యకర్త, నాయకుడు, కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. గ్రూప్ తగాదాలు పక్కనపెట్టి కాంగ్రెస్ పార్టీ గెలిచే లక్ష్యంగా కార్యకర్తలు నాయకులు ముందుకు కదలాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, అభిమానులు ,తదితరులు, భారీ సంఖ్యలో హాజరయ్యారు.

## జిల్లాస్థాయి చదరంగ పోటీలను విజయవంతం చేయండి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:

పట్టణంలోని బురదగూడెం లిటిల్ ఫ్లవర్స్ ఉన్నత పాఠశాల నందు మే 10న నిర్వహించు ఎస్ఆర్ఆర్ ఓపెన్ టు ఆల్ జిల్లా సాయి చదరంగం పోటీలను విజయవంతం చేయాలని టోర్నమెంట్ కన్వీనర్ ఎస్ రవీందర్,కో కన్వీనర్ కొంగల తిరుపతిరెడ్డి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా చెస్ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఈగ కనకయ్య శనివారం ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర చెస్ అసోసియేషన్ సౌజన్యంతో, జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పోటీలు స్విస్, లీగ్ పద్ధతిలో నిర్వహించడం జరుగుతుందని, పోటీలో ప్రతిభ కనబరిచిన అండర్- 9, 11, 13, 15 వయస్సు గ్రూపు బాలబాలికలకు ప్రోత్సాహ బహుమతులు అందించి,సత్కరించడం జరుగుతుందన్నారు. ఈ టోర్నమెంట్లో ప్రతిభ కనబరిచిన అండర్- 7, 17 వయస్సు గ్రూపు బాలబాలికలు ఉమ్మడి జిల్లా నుండి ప్రతి గ్రూప్ నుండి ఇద్దరు చొప్పున హైదరాబాద్ లో జరుగు రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. పోటీలో పాల్గొన్న చదరంగం క్రీడాకారులకు ఉచిత భోజన సౌకర్యం సైతం కల్పించడం జరుగుతుందన్నారు. మరిన్ని వివరాలకు చెస్ ఆర్బిటార్ అంబాల కల్పన సెల్ నెంబర్ 8978146456 ను సంప్రదించాలని సూచించారు.

## తెలంగాణలో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు..

తెలంగాణలో రికార్డ్ స్థాయిలో దంచి కొడుతున్నాయి. రాష్ట్రంలోని మెజార్టీ జిల్లాల్లో అత్యధికంగా 43 నుంచి 46 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. దీంతో ప్రజలు బయటకు రావాలంటేనే భయపడిపోతున్నారు. రానున్న మరో మూడు రోజులు రాష్ట్రంలో తీవ్ర వడాల్పులు ఉండనున్నాయని హైదరాబాద్ వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. ఎండల తీవ్రత కూడా పెరిగే అవకాశం ఉందని తెలిపింది. ఈక్రమంలో 10 జిల్లాల్లో ఆరెంజ్ అలర్ట్ ప్రకటించింది. ఆదిలాబాద్, నిర్మల్, జగిత్యాల్, రాజన్న సిరిసిల్ల, నిజామాబాద్, కామారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల్ జిల్లాలలో ఆరెంజ్ అలర్ట్ కొనసాగుతుందని చెప్పింది. మూడు, నాలుగు రోజులపాటు ప్రజలు అప్రమతంగా ఉండాలని.. అవసరమైతే తప్ప బయటకు వెళ్లొద్దని వాతావరణ శాఖ సూచించింది.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం,
05-05-2024


# భువనగిరిలో ఎగిరేది గులాబీ జెండానే

### మునుగోడు నియోజకవర్గం చండూర్ మండలంలో ప్రచారంలో నిర్వహించిన రోడ్ షోలో ముఖ్య అథితిగా మాజీ మంత్రి, హరీశ్ రావు

టైమ్స్ ఆఫ్ వార్త - చండూర్



మీ అందరి ఉత్సాహం చూస్తుంటే భువనగిరిలో ఎగిరేది గులాబీ జెండానే అనిపిస్తోంది. భూములు, ఆస్తులు కాపాడుకోవడానికి ఇసుక కంకర దొంగతనాలు చేయడానికి పార్టీలు మారవచ్చు కానీ నిజమైన ఉద్యమకారులు కార్యకర్తలు బీఆర్ఎస్ తోనే ఉన్నారు. కాంగ్రెస్ వాళు అధికారంతో కళ్ళు నెత్తికెక్కి గాలిలో ఉన్నారు. మంత్రి కోమటిరెడ్డి అహంకారంతో విర్రవీగుతూ రైతుబంధు అడుగుతే రైతులను చెప్పుతో కొట్టాలి అంటున్నాడు. వీళ్ళ అహంకారం దింపాలంటే క్యామ మల్లేష్ గారిని గెలిపించి పార్లమెంటుకు పంపించాలి. వంద రోజుల్ల ఆరు గ్యారంటీలు 13 హామీలు నెరవేరుస్తామని బాండ్ పేపర్లు రాసిచ్చిన కాంగ్రెస్ నాయకులు తప్పించుకొని తిరుగుతున్నారు. ఎందుకు అమలు చేయలేదని అడిగితే దేవుళ్ళ మీద ఒట్టేస్తూ మళ్లీ ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారు. అప్పుడు ప్రామిసరీ నోట్లు ఇప్పుడు దేవుళ్ళ మీద ప్రామిస్‌లు. మళ్లీ మోసపోదామా? మొదటి హామీ అక్కచెల్లెళ్లకు మొదటి తారీకు 2500 ఇస్తామన్నారు, ఎవరికైనా 2500 పడ్డాయా.? నాలుగు నెలలకు 2500 రూపాయలు లెక్కన అక్క చెల్లెళ్లకు పదివేల రూపాయలు కాంగ్రెస్ బాకీ పడింది. రెండో హామీ రైతులకు 15000 రైతుబంధు. కెసిఆర్ ఇచ్చిన 10000 రైతుబంధు కూడా ఇప్పటికి పూర్తిగా వేయలేదు. కరోనా కష్టకాలంలో కూడా కేసీఆర్ రైతులకు రైతుబంధు ఇచ్చి రైతులను కాపాడుకున్నాడు. వడ్లకు మక్కలకు మద్దతు ధరపైన 500 బోనస్ ఇస్తామని రైతులను మోసం చేసింది కాంగ్రెస్. 500 బోనస్ పక్కన పెడితే మద్దతు ధరకు కూడా రాష్ట్ర ప్రభుత్వం కొనట్లేదు. ఆసరా పింఛన్ 4000 చేస్తా అని మాటతప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం కేసీఆర్ ఇచ్చిన 2000 కూడా ఒక నెల ఎగ్గొట్టింది. భద్రాచలం పోయి రాముడు మీద ఒట్టు, మెదక్ వై చర్చ్ మీద ఒట్టు, సిద్దిపేటకు వచ్చి మల్లన్న మీద ఒట్టు అని ఒట్ల రాజకీయం చేస్తున్నారు. ఆగస్టు 15 వరకు ఆరు హామీలు 13 గారెంటీలు అమలు చేస్తే నా ఎమ్మెల్యే పదవికి నేను రాజీనామా చేస్తా చేయకపోతే నీ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేస్తావా రేవంత్ రెడ్డి! నా సవాలును ఇంకా రేవంత్ రెడ్డి స్వీకరించలేదంటే ఆరు గ్యారెంటీలు 13 హామీలు అమలు చేయమని చెప్పకనే చెప్తున్నట్టే. మళ్లీ మనం నమ్మి కాంగ్రెస్కు ఓటేస్తే ఈ ఐదు సంవత్సరాలు చూద్దామంటే కూడా దొరకరు. ప్రజల కోసం కొట్లాడాలంటే ప్రశ్నించే గొంతును గెలిపించాలి. భువనగిరిలో క్యామ మల్లేశ్‌ను మీరు గెలిపిస్తే రేపు అసెంబ్లీలో కాంగ్రెస్‌ను నిలదీస్తాం. ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోతే ప్రభుత్వమేం పడిపోదు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేపిస్తాం. ఆడపిల్లల పెళ్ళికి కెసిఆర్ కళ్యాణ లక్ష్మి ఇస్తే లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తా అన్న కాంగ్రెస్ ప్రజలను మోసం చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినంక జరిగిన లక్ష పెళ్లిళ్లకు లక్ష తులాల బంగారం బాకీ పడింది. ఆరు గ్యారెంటీల్లో ఐదు గ్యారంటీలు చేశామని మోసం చేస్తున్నారు రేవంత్ రెడ్డి. మహాలక్ష్మి కింద 2500 మహిళలకు వచ్చిందా, ఆసరా పెన్షన్ 4000 కి వచ్చాయా, 15000 రైతుబంధు వచ్చిందా, నిరుద్యోగులకు 4000 నిరుద్యోగ భృతి వచ్చిందా, కళ్యాణ లక్ష్మికి తులం బంగారం వచ్చిందా? భువనగిరిలో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే మంత్రి పదవి వస్తుందని ఆశపడి రాజగోపాల్ రెడ్డి పాకులాడుతున్నారు. భువనగిరి కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిలో ఏ గుణగణాలు ఉన్నాయని కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇచ్చింది? రాహుల్ గాంధీ సంతకాన్ని ఫోర్జరీ చేశాడని కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేసిన వ్యక్తికి టికెట్ ఇచ్చిర్రు.

## వరుస దొంగతనాలతో బెంబేలెత్తుతున్న జనాలు..

### పోలీసులకు సవాళ్లుగా మారిన బైక్ ల చోరీ..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలో వరుస దొంగతనాలు జరుగుతూ ఉండడంతో జనాలు బెంబేలెత్తుతుండగా,మరోవైపు దొంగలు పోలీసులకు సవాళ్లు విసురుతున్నారు. మండలంలో బైక్ దొంగతనాలు మితిమీరుతున్నాయి. గత రెండు రోజులు క్రితం జైతపూర్ గ్రామానికి చెందిన మంగలి నరేష్ అనే వ్యక్తి కి చెందిన బైక్ ను తన షాప్ ముందు ఉంచగా పట్టపగలు అపహరించిన దొంగలు తాజాగా శనివారం తెల్లవారు జామున ఇదే గ్రామానికి చెందిన పి.వేణుగోపాల్ రెడ్డి బైక్ ను దొంగలు అపహరించారు.వేణుగోపాల్ రెడ్డి తన టిఎస్ 16 ఈ ఎమ్ 5444 నంబర్ గల బైక్ ను ఇంటి ముందర పార్క్ చేసి పెట్టగా శనివారం తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారు.ఈ విషయమై బాదితుడు వేణుగోపాల్ ఎడపల్లి పోలీసులకు పిర్యాదు చేశారు. వరుస దొంగలనాలతో ద్విచక్ర వాహన యజమానులు బెంబేలెత్తి పోతున్నారు. బైక్ లే టార్గెట్‌గా దొంగలు యదేచ్ఛగా దొంగతనాలకు పాల్పడుతున్నా పోలీసులు కట్టడి చేయడంలో విఫలమవుతున్నారని మండల ప్రజలు విచారం వ్యక్తం చేస్తున్నారు. మండలంలో ఇండ్లని దోచుకోవడం, బైక్ లు, ఆటోలు అపహరించడం వంటి చర్యలు అధిక మవుతుండడంతో ప్రజలు భయ భ్రాంతులకు గురవుతున్నారు. రాత్రి వేళల్లో పోలీస్ పెట్రోలింగ్ పెంచాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## ముగిసిన ఒకేషనల్ బైబిల్ శిక్షణ తరగతులు

టైమ్స్ ఆఫ్ వార్త - మెండోరా



మే (4 శనివారం) దూదిగాం గ్రామంలోని సి ఎస్ ఐ చర్చ్ దేవాలయంలో సోమవారం నుండి శనివారం వరకు చిన్నారి బాలబాలికలకు వోకేషనల్ బైబిల్ శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నిజామాబాద్ ఆదిలాబాదు జిల్లాల సండే స్కూల్ చైర్మను రేవ్ దినాకరు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు గత ఆరు రోజుల నుండి సండే స్కూల్ పిల్లలకు బైబిల్ పైప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించినారు గత ఆరు రోజుల నుండి నేర్చుకున్న వివిధ అంశాలపై ప్రత్యేక శిక్షణ ఇస్తూ రానున్న రోజుల్లో బైబిల్ పై ప్రత్యేక అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి దినాకర్ పిల్లల ఉద్దేశించి మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లల యందు సామాజిక రంగాల్లో భయము భక్తి తో పాటు వినయ విధేయత కలిగి ఉండాలని ప్రేమ సమాధానం సహకారము తో పాటు బైబిల్లోని పిల్లల ఎదుగుదల యందు బైబిల్ లోని వివిధ అంశాలపై బాలురు ముందు జీవితంలో నడవవలసిన మార్గములను తల్లిదండ్రులు నేర్పించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని బైబిల్ ద్వారా పిల్లలకు ప్రత్యేక సూచనలు తెలిపినారు ఈ సందర్భంగా 200 మంది చిన్నారి బాల బాలికలు పాల్గొన్నారు ఈ సందర్భంగా పురస్కరించుకొని చిన్నారులు వివిధ సాంస్కృతి కార్యక్రమాలు బైబిల్ పోటీలు ఆటలు నిర్వహించారు గెలుపొందిన బాలబాలికలకు ప్రత్యేక బహుమానాలను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక సండే స్కూల్ సెక్రటరీ గ్రేస్ విజయ సండే స్కూల్ రిపోర్టు చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామాల చర్చి పాస్టర్లు దూదిగాం ఇంచార్జ్ రేవ్. ప్రసాద్ సురేష్. సువర్ణ కుమార్ ట్రెజరర్. జాన్ వెస్లీ. సెక్రెటరీ. కనకరాజ్ స్త్రీల మైత్రి సెక్రెటరీ గీత డేవిడ్ వాలంటీర్స్ సంఘ నాయకులు. కమిటీ సభ్యులు యువన సమాజం స్త్రీల మైత్రి సంఘ సభ్యులు ఈ కార్యక్రమం విజయవంతం చేసినారు.

## ఉల్లి రైతులకు కేంద్రం తీపి కబురు

లోక్‌సభ ఎన్నికల వేళ ఉల్లి రైతులకు కేంద్రంలోని మోడీ సర్కార్ తీపి కబురు చెప్పింది. ఉల్లి ఎగుమతులపై గతంలో విధించిన నిషేధాన్ని కేంద్రం ఎత్తివేసింది. కేంద్ర ప్రభుత్వం ఈ మేరకు కీలక ప్రకటన విడుదల చేసింది. ప్రభుత్వం ఉల్లికి కనీస ఎగుమతి ధర (ఎంఇపి)ని టన్నుకు 550 డాలర్లు (కిలోకు సుమారు రూ. 46), 40 శాతం ఎగుమతి సుంకం విధించింది. సుంకాన్ని పరిగణనలోకి తీసుకుంటే టన్నుకు 770 డాలర్లు (కిలోకు సుమారు రూ. 64) లోపు సరకుల రవాణాను అనుమతించరు. ఉల్లి ఉత్పత్తి పడిపోవచ్చుననే ఆందోళన నడుమ రీటైల్ ధరల నియంత్రణ నిమిత్తం కేంద్రం నిరుడు డిసెంబర్ 8న ఉల్లి ఎగుమతులను నిషేధించింది. గడచిన 45 ఏళ్లలో దేశం ఏటా 17 లక్షల టన్నులు, 25 లక్షల టన్నుల మధ్య ఉల్లిపాయలు ఎగుమతి చేసింది. అదే విధంగా ఉల్లి ఎగుమతి ధరను టన్నుకు రూ. 45860గా ప్రభుత్వం నిర్ణయించింది. విదేశీ వాణిజ్య డైరెక్టరేట్ జనరల్ (డిజిఎఫ్‌టి) విడుదల చేసిన ఒక నోటిఫికేషన్‌లో ఉల్లి ఎగుమతి ధరను 550 డాలర్లుగా పేర్కొనడమైంది. కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయంతో ఉల్లి రైతులకు మేలు జరగనున్నది. నిషేధం ఎత్తివేత రీటైల్ మార్కెట్లలో ధరల పెరుగుదలకు దారి తీయదని కేంద్ర వినిమయ వ్యవహారాల విభాగం కార్యదర్శి నిధి ఖరే స్పష్టం చేశారు. 'ధరలు స్థిరంగా ఉంటాయి. ఒకవేళ ఏదైనా పెరుగుదల ఉంటే అది నామమాత్రంగానే ఉంటుంది' అని ఆమె సూచించారు. వినియోగదారులు, రైతుల ప్రయోజనాల పరిరక్షణకు ప్రభుత్వం నిబద్ధమై ఉందని ఆమె చెప్పారు. కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ శుక్రవారం రాత్రి 40 శాతం ఎగుమతి సుంకం విధించింది. మహారాష్ట్రలోని నాసిక్, అహ్మద్‌నగర్, సోలాపూర్ వంటి కీలక ఉల్లి ఉత్పత్తి ప్రాంతాల్లో కీలకమైన లోక్‌సభ ఎన్నికలకు ముందు కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయం ప్రాముఖ్యం సంతరించుకుంటున్నది. ఈ నిర్ణయం వెనుక హేతుబద్ధతను ఖరే వివరిస్తూ, 'సరఫరా పరిస్థితి సంతృప్తికరంగా ఉంది, టోకు, రీటైల్ మార్కెట్లలో ధరలు స్థిరంగా ఉన్నాయి' అని తెలియజేశారు. నాసిక్‌లోని లాసల్‌గాంవ్ మండిలో మోడల్ ధర ఏప్రిల్‌లో కిలోకు రూ. 15గా ఉంది. రబీ సీజన్‌లో ఉల్లి ఉత్పత్తి తాజా అంచనాలు 191 లక్షల టన్నులుగా ఉండడాన్ని పరిగణనలోకి తీసుకున్న తరువాత ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆమె తెలిపారు. ఈ నిర్ణయం తీసుకోవడానికి ముందు ప్రపంచ మార్కెట్లలో ఉల్లి లభ్యత, ధరలను కూడా పరిగణించినట్లు ఆమె చెప్పారు. ఉల్లి నెలసరి దేశీయ డిమాండ్ సుమారు 17 లక్షల టన్నులని ఖరే తెలియజేశారు. ఉల్లిపాయలు ఎక్కువ కాలం నిల్వ ఉండవు కనుక ఉల్లి ఎగుమతి అవసరం ఉందని భావించినట్లు ఆమె తెలిపారు. ఇక విదేశాలకు ఉల్లి ఎగుమతిపై పూర్తి నిషేధం విధించిన కేంద్ర ప్రభుత్వం శ్రీలంక, యుఎఇ, బంగ్లాదేశ్ వంటి దేశాలకు మాత్రం పరిమితులతో కూడిన ఎగుమతులకు అనుమతి ఇచ్చింది. ఈ క్రమంలో ఉల్లి ఎగుమతిపై నిషేధాన్ని పూర్తిగా ఎత్తివేయాలని ఉల్లి రైతులు, వ్యాపారులు డిమాండ్ చేశారు. ముఖ్యంగా మహారాష్ట్ర ఉల్లి రైతులు ఈ డిమాండ్‌ను గట్టిగా వినిపించారు. అయితే, దేశంలో ఉల్లి ధరలు పెరుగుతాయనే కారణంతో ప్రభుత్వం నిషేధాన్ని అలాగే కొనసాగించింది.

## ఆశీర్వదించి అరవింద్‌ను గెలిపించండి

### పైడి రాకేష్ రెడ్డి

### కాంగ్రేస్ పార్టీ అబద్ధపు ప్రచార నమ్మకండి : ధర్మపురి అరవింద్

టైమ్స్ ఆఫ్ వార్త -మాక్లూర్





మాక్లూర్ మండల కేంద్రంలో బీజేపీ కార్నర్ మీటింగ్ ప్రచారం జరిగింది. ఈ సందర్భముగా ఆర్మూర్ ఎమ్మెల్లె పైడి రాకేష్ రెడ్డి మాట్లాడుతూ బీజేపీ పువ్వు గుర్తుకు ఓటు వేసి ధర్మపురి అర్వవింద్ ను నిజామాబాద్ ఎంపీ గా గెలిపిం చాలని, ఓటర్ మహాశయులను కోరారు. అలాగే ప్రతి ఒక హిందువు తన ధర్మం తను కాపాడుకోవాలని,ధర్మం కోసం, దేశం కోసం, బీజేపీ కి. ఓటి వేసి నరేంద్రమోడీ ప్రభుత్వాని గెలిపించాలని కోరారు. ఎంపీ అభ్యర్థి ధర్మపురి అరవింద్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ, బీజేపీ గెలిస్తే ఎస్ టి, ఎస్ సి, బీసీ, రిజర్వేషన్ తొలగిస్తుందని దుస్ప్రచారం చేస్తుందని అన్నారు. నరేద్రమోడీయున్నంత వరకు రిజర్వేషన్ తీసే ప్రసక్తేలేదని అన్నారు. భరతదేశం లో అన్నవర్గాల అర్హులైన ప్రజలకు రేషన్ బియ్యం, 5 లక్షల అష్మాన్ భారత్ పథకకాన్ని దేశాప్రజలకు మోదీప్రభుత్వం అందిస్తున్నద నినన్నారు. ప్రపంచదేశాలాన్ని మోదీ వైపు చూస్తున్నాయని అన్నారు. ఓటర్ మహాశాయులు, కమలం పువ్వుకు ఓటు వేసి నన్ను మోదీ ప్రభుత్వన్ని బలపచాలని అన్నారు. కార్యక్రమములో మండల బీజేపీ అధ్యక్షులు రామావత్ సురేష్, జిల్లా బీజేపీ కార్యదర్శి గంగోని సంతోష్, ఆర్మూర్ నియోజకవర్గం అసెంబ్లీ కన్వీనర్ గంగోని వినోద్, జనరల్ సెక్రెటి ప్రవీణ్ రెడ్డి,మండల ఇంచార్జ్ శివరాజ్, మండల ఉపాధ్యక్షులు రవి యాదవ్, జిల్లాకార్యవర్గ సభ్యులు అనిల్ కులకర్ణి,ప్రభారీ నరేందర్ రెడ్డి, ముప్పెడ గంగారెడ్డి బీర్కూర్ కిషన్ రావు,హన్మగౌడ్,నరేష్ గౌడ్, నరేష్ యాదవ్, రమణ,తదితరులు పాల్గొన్నారు.

## 13నుంచి పంటనష్టం పరిహారం పంపిణీ

వ్యవసాయరంగానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం పంటనష్టం పంపిణీపై అడుగు ముందుకు వేసింది. ఈ నెల 13నుంచి పంటనష్టం పరిహారాలను నేరుగా బ్యాంకుల్లో రైతుల ఖాతాలకు జమచేసేందుకు చర్యలు తీసుకుంటోంది. పంనష్టపోయిన రైతులకు ఎకరాకు రూ. 10 వేలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది.లోక్‌సభ ఎన్నికల నేపధ్యంలో ప్రస్తుతం కోడ్ అమల్లో ఉన్న కారణంగా ఎన్నికల సంఘం నుంచి అనుమతి తీసుకుని పంపిణీకి ఏర్పాట్లు చేపట్టింది. ప్రభుత్వ ఖజానా నుంచి మొత్తం రూ.15.81కోట్లు పంపిణీ చేసేందుకు ఆర్థికశాఖకు ఆదేశాలు ఇచ్చింది.ఇటీవల కురిసిన అకాల వర్షాల కారణంగా రాష్ట్రవ్యాప్తంగా 15,812 ఎకరాల్లో పంట నష్టం జరిగింది. ఎకరాకు రూ. 10 వేల చొప్పన పరిహారం చెల్లించేందుకు ప్రభుత్వం రూ. 15.81 కోట్లు సమకూర్చింది. ఇప్పటికే వ్యవసాయశాఖ పంటలు నష్టపోయిన రైతుల జాబీతాలను సిద్ధం చేసివుంచింది. ఆర్థికశాఖ నుంచి నిధులు విడుదల కాగానే రైతుల ఖాతాలను నేరుగా నిధులు జమ చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు.

# మాలోత్ కవితమ్మతోనే మానుకోట అభివృద్ధి

### కారు గుర్తుకు ఓటు వేసి మాలోత్ కవిత ను గెలిపించాలి

### డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు అధైర్య పడకండి

### డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి





ప్రశ్నించే తెలంగాణ ప్రజల మానుకోట గొంతుక బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి మాలోత్ కవిత ను ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరు మండలంలోని జయ్యారం, మంగోలి గూడెం, మన్నెగూడెం, పగిడిపల్లి, ఉగ్గంపల్లి, చిన్న గూడూరు,గుండం రాజు పెల్లి గ్రామాలలో పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశాలు శనివారం మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశాలలో ఆయన మాట్లాడారు. నా బిడ్డను ఆశీర్వదించాలని మానుకోటాలు పలు అభివృద్ధి కార్యక్రమాలు చేసిందని మళ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో ఆమెను గెలిపిస్తే తప్పకుండా మానుకోట పార్లమెంట్ పరిధిలోని అన్ని మండలాలు గ్రామాలను నియోజకవర్గాలను అభివృద్ధి చేస్తుందని అన్నారు. చిన్న గూడూరు మండల కేంద్రం ఎవరో ధర్నా చేస్తే రాలేదని నేనే స్వయంగా అప్పటి కలెక్టర్ వాకాటి కరుణ వేయడానికి వివరించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి మండలం వచ్చేటట్లు కృషి చేశానని అన్నారు. చిన్న గూడూరు మండల కేంద్రంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చానని నిర్మాణం కూడా పూర్తయిందని నలుగురు వ్యక్తులు లబ్ధిదారులకు పంపిణీ చేయకుండా అడ్డుపడుతున్నారని వారి ఉడత ఊపులకు మీరు ఏమి భయపడకూడదని లబ్ధిదారులు మీ ఇండ్లలోకి మీరు ఆనందంగా వెళ్ళొచ్చని ఎవరైనా అడ్డొస్తే మీ తరఫున ఎదిరించి ధర్నా చేస్తానని మీరు అధైర్య పడకండి మీకు అండగా నేనున్నానని అన్నారు. ఈ మండలం ఆడబిడ్డ మానుకోట పార్లమెంటు బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నా కూతురు మాలోత్ కవిత కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వల్లూరు వెంకటరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు డి.ఎస్ రాంసింగ్, ప్రధాన కార్యదర్శి కర్రే దారాసింగ్, నాయకులు వల్లూరి చెన్నారెడ్డి, మాజీ సర్పంచులు కొమ్ము మల్లయ్య, చెవుల ముత్తయ్య, 10 గ్రామాల బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన నిందితుడు ప్రభాకర్ రావే..

హైదరాబాద్ :





ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడు, ఎస్ఐబి మాజీ చీఫ్ ప్రభాకర్ రావుగా తేల్చినట్లు తెలిసింది. ఈ కేసులో ప్రభాకర్ రావును ప్రధాన నిందితుడిగా చేర్చుతూ కోర్టులో పోలీసులు మెమో దాఖలు చేశారు. ప్రభాకర్ రావుతో పాటు ప్రైవేట్ వ్యక్తిని నిందితుడిగా చేర్చారు. ఎస్ఐబి మాజీ చీఫ్‌తో పాటు ప్రైవేట్ వ్యక్తి పరారీలో ఉన్నారని పోలీసులు కోర్టుకు తెలిపారు. ప్రభాకర్ రావు కనుసన్నల్లోనే ఫోన్ ట్యాపింగ్ జరిగిందని పోలీసులు నిర్ధారించారు. ఎస్ఐబిలోని హార్డ్ డిస్కుల ధ్వంసం కేసులో ప్రధాన సూత్రధారి ప్రభాకర్ రావు అని, ఆయన ఆదేశాలతోనే ప్రణీత్ రావు హార్డ్ డిస్కులను ధ్వంసం చేసినట్లు విచారణలో తేలింది. ప్రభాకర్ రావు చెప్పిన నెంబర్లను ప్రణీత్ రావు టాపింగ్ చేసినట్లు బయటపడింది. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం బయటకు వస్తున్న క్రమంలోనే ప్రభాకర్ రావు విజిటింగ్ వీసాపై చెన్నై నుంచి అమెరికా వెళ్ళిపోయారు. దీంతో సిట్‌ను ఏర్పాటు చేసిన పోలీసులు వెస్ట్‌జోన్ డిసిపి ఎస్ఎం విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో సిట్‌ను ఏర్పాటు చేశా రు. ఈ కేసులో ఇప్పటివకు ఎఎస్‌పిలు భూజంగరావు, తిరుపతన్న, మా జీ డిసిపి రాధాకిషన్ రావు, ఇన్స్‌స్పెక్టర్ ప్రభాకర్‌రావును అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ప్రభాకర్ రావు కోసం ఇప్పటికే పోలీసులు లుక్ అవుట్ నోటీసు జారీ చేసిన విషయం తెలిసిందే. కోర్టు అనుమతి తీసుకుని రెడ్‌కార్నర్ నోటీసులు జారీ చేసేందుకు పోలీసులు సిద్ధమవుతున్న ట్లు తెలిసింది. అంతర్జాతీయ ఏజెన్సీల సహకారంతో ప్రభాకర్ రావును ఇండియాకు తీసుకుని వచ్చేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. అసలు ఫోన్ ట్యాపింగ్ చేయాల్సిందిగా ఎవరు ఆదేశించారనే విషయం అప్పటి ఎస్ఐబి అధిపతిగా ఉన్న ప్రభాకర్‌రావును విచారిస్తే బయటపడే అవకాశం ఉంది. రాజకీయ నేతల ఆదేశాల మేరకే ఫోన్ ట్యాపింగ్ చేసినట్లు ఇప్పటికే మాజీ డిసిపి రాధాకిషన్ రావు చెప్పిన విషయం తెసిందే